Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక



ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



సంపుటి : 26 | సంచిక : 157 | హైదరాబాద్ | గురువారం 30 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




# 'రాహుల్ బంధు' జోరు

## ప్రజలు తిడితే పైశాచికానందమా?

## గురుకుల విద్యార్థులు చనిపోయినా సీఎంకు సిగ్గు అనిపించడంలేదా

## ధాన్యం తడిసి రైతులు ఏడుస్తుంటే కనీసం బాధ లేదు

## పాలమూరు బిడ్డ.. ఆ జిల్లాకైనా మంచిచేశారా?: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 29: ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సమస్యలు తెలియజేస్తుంటే తనకు పైశాచిక ఆనందం వస్తుందని రేవంత్‌రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలు, ప్రతిపక్షాలు తిడుతుంటే తనకు శాడిస్టిక్ ప్లెజర్ వస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో మోసపోయిన ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాల వలన అన్యాయానికి గురవుతున్న వర్గాలు ప్రభుత్వాన్ని నిందిస్తుంటే తనకు సంతోషం కలుగుతుందంటూ రేవంత్ సంబరపడుతు న్నాడని విమర్శించారు. రాష్ట్రంలో గురుకుల విద్యార్థులు 140 మంది చనిపోయినా రేవంత్ రెడ్డికి సిగ్గు అనిపించడం లేదన్నారు. కనీసం కోతలు లేకుండా కరెంట్ ఇవ్వలేకపోతున్నందుకు, రైతుబంధు రైతుల ఖాతాల్లో వేయలేక పోతున్నందుకు సిగ్గు అనిపిస్తుందా లేదా అని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతుల ధాన్యం రోడ్ల మీద తడిసి రైతులు ఏడుస్తుంటే కనీసం బాధ కూడా అనిపిస్తుందా లేదా అని కేటీఆర్ ప్రశ్నించా రు. ఇలా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతుంటే వారి బాధలను చూసి ప్రభుత్వాన్ని మేము తిడితే ప్రతిపక్షాల తిట్లతో తనకు శాడిస్టిక్ ప్లెజర్ వస్తుందని బాహాటంగా చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డిని ఏమనాలని ప్రశ్నించారు. ఇంత నిస్సిగ్గుగా పైశాచిక ఆనందం పొందుతున్న సీఎంను ఏమనాలో ప్రజలే నిర్ణయించు కోవాలన్నారు. ప్రతిసారి నేను మారిన మనిషిని అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి యథావిధిగా అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం

- మిగతా 2వ పేజీలో



# హ్యాకింగ్ కలకలం

## రాష్ట్రంలో మరో వివాదం

## తీవ్ర ఆరోపణలు చేసిన హరీష్

## సాఫ్ట్ వేర్‌ల పేర్లు వెల్లడి

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వివాదం సద్దుమణగక ముందే, ఇప్పుడు హ్యాకింగ్ రూపంలో సరికొత్త రాజకీయ దుమారం రేగుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేసులను వేగవంతం చేస్తుంటే, ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం అధికార పక్షంపై ట్యాపింగ్

- మిగతా 2వ పేజీలో



# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్

## చెప్పిందొకటి.. చేసేదొకటి

## వడ్ల కొనుగోలు కేంద్రాలకు వెళ్లి చూడాలి

## సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ లేఖ

- 2లో

బీఆర్ఎస్, బీజేపీని టార్గెట్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ అనే అస్త్రంతో ముందుకు వెళ్లనున్నారని సమాచారం. వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అని బీఆర్ఎస్ చెబుతుండగా, మొదటి నుంచి రేవంత్ కాళేశ్వరం కాదు కూలేశ్వరం అంటున్న విషయం తెలిసిందే. కాళేశ్వరం ఎపిసోడ్‌ను ఎప్పటికప్పుడు సరికొత్తగా ట్విస్ట్ చేసి..బీఆర్ఎస్, బీజేపీ టార్గెట్‌గా రచ్చకు తెరలేపుతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.



## బీఆర్ఎస్.. బీజేపీ

# రేవంత్ టార్గెట్!

## కాళేశ్వరం భుజాలపై తుపాకీ.. రెండు పార్టీలను దెబ్బతీసే యత్నం

### సీబీఐ విచారణ కోరనున్న సీఎం

### చేపడితే బీఆర్ఎస్‌కు నష్టం

### చేపట్టకపోతే బీజేపీపై భారం

### ఇద్దరినీ ఇరకాటంలో పెట్టేలా ప్లాన్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్లు ఉండగానే సీఎం రేవంత్‌రెడ్డి తన టార్గెట్‌ను ఫిక్స్ చేసుకున్నారు. తనకు రాజకీయంగా ప్రధాన శత్రువు అయిన బీఆర్ఎస్‌ను, రానున్న రోజుల్లో ఇబ్బంది కలిగించే అవకాశం ఉన్న బీజేపీని ఒకే దెబ్బతో ఇరకాటంలో పెట్టాలని భావిస్తున్నారు. ఈ రెండు పార్టీల టార్గెట్‌గా రాజకీయ రచ్చ లేపేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకోసం ఆయన ఎంచుకున్న అస్త్రం కాళేశ్వరం. ఈ ప్రాజెక్టు భుజాలపై తుపాకీకి పెట్టి రెండు పార్టీలను ఇబ్బంది పెట్టాలన్నది రేవంత్ ప్లాన్‌గా చర్చ జరుగుతున్నది.

### సీబీఐ అస్త్రం

బీఆర్ఎస్, బీజేపీని టార్గెట్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ అనే అస్త్రంతో ముందుకు వెళ్లనున్నారని సమాచారం. వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అని బీఆర్ఎస్ చెబుతుండగా, మొదటి నుంచి రేవంత్ కాళేశ్వరం కాదు కూలేశ్వరం అంటున్న విషయం తెలిసిందే. కాళేశ్వరం ఎపిసోడ్‌ను ఎప్పటికప్పుడు సరికొత్తగా ట్విస్ట్ చేసి..బీఆర్ఎస్, బీజేపీ టార్గెట్‌గా రచ్చకు తెరలేపుతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. లేటెస్ట్‌గా కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను హైకోర్టు నిలిపివేయడంతో..ప్లాన్ మార్చేశారట ముఖ్యమంత్రి. ఇప్పటికే సీబీఐ దర్యాప్తు కోసం కేంద్రానికి

- మిగతా 2వ పేజీలో



# ఐదింటిలో మేమే గెలుస్తాం!

## ఎన్నికల ఫలితాలతో వికసిత్ భారత్ సంకల్పం బలోపేతం

## దేశ పురోగతి వేగానికి ఈ ఫలితాలు నూతన శక్తిని ఇస్తాయి.. ప్రధాని మోదీ ధీమా

వారణాసి/లక్నో: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించబోతోందని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు. వచ్చే నెల 4న వెలువడే ఫలితాలు వికసిత్ భారత్ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తాయని, దేశ పురోగతి వేగానికి నూతన శక్తిని ఇస్తాయని అన్నారు. పశ్చిమ

- మిగతా 2వ పేజీలో



# పశ్చిమబెంగాల్ రెండో దశ ప్రశాంతం

## రికార్డ్ స్థాయిలోముగిసిన పోలింగ్

## 92.48 శాతం ఓటింగ్ నమోదు

## తొలి, మలి దశలు కలిపి మొత్తంగా 92.84 శాతం పోలింగ్ నమోదు

కోల్‌కతా: బీజేపీ, టీఎంసీ ముఖ్యనేతల హోరాహోరీ ప్రచారపర్వం తర్వాత బుధవారం పశ్చిమబెంగాల్ శాసనసభ ఎన్నికల రెండో దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం రాత్రి 7.45 గంటలకు అందిన సమాచారం మేరకు రెండో దఫాలో రికార్డ్ స్థాయిలో 92.48 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ సమయం ముగిసేనాటికి క్యూ వరసల్లో నిల్చున్న వాళ్లకు సైతం ఓటేసే అవకాశం కల్పించారు. దీంతో పోలింగ్ శాతం పెరిగే వీలుంది. తొలి దశలో 93.19 శాతం పోలింగ్ నమోదైన విషయం తెల్సిందే. మొదటి,

- మిగతా 2వ పేజీలో



# 10న మోదీ జనాగ్రహ సభ

## కాంగ్రెస్ విభజన రాజకీయాలపై జనం ఆగ్రహం

### జనాగ్రహ సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 29 : మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 'జనాగ్రహ' సభను నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచం దర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడో అంటూ చేపట్టిన యాత్ర, దేశాన్ని విభజించే రాజకీయంగా తోడో యాత్రగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చర్యలు దేశాన్ని విభజించేలా ఉన్నాయని ప్రజలు గమనిస్తున్నారని, అందుకే తెలంగాణ ప్రజల ఆగ్రహాన్ని ప్రతిబింబించేలా ఈ సభకు జనాగ్రహ సభ అని నామకరణం చేశామన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని

- మిగతా 2వ పేజీలో



# మెట్రో ప్రభుత్వపరం

## ఎల్అండ్‌టీతో పూర్తయిన ఒప్పందం

## రూ.1,461.47 కోట్లతో వందశాతం షేర్ల బదిలీ

హైదరాబాద్: మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్ట్ ప్రభుత్వపరమైంది. ఇన్నాళ్లూ ప్రైవేటు సంస్థ ఎల్అండ్‌టీ అధీనంలో ఉండగా రూ. 1,461.47 కోట్లతో వందశాతం ఈక్విటీని కొనుగోలు చేయడం ద్వారా మెట్రోని తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను హెచ్ఎంఆర్ఎల్ ద్వారా స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే

- మిగతా 2వ పేజీలో

# 10న మోదీ జనాగ్రహ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, రఘునందన్ రావు, అరవింద్, బీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం రాంచందర్ రావు మీడియా సమావేశంలో జనాగ్రహ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ప్రధాని పర్యటన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు రూ. 7,700 కోట్ల నుంచి రూ. 8,000 కోట్ల వరకు అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ ప్రయోజనాలకే పరిమితమైందని అన్నారు. అవకాశవాద రాజకీయాలు తెలంగాణలో పనిచేయవన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలను మోసం చేసిందని, మహిళా బిల్లును కూడా వ్యతిరేకించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మే 10న మోదీ సభను విజయవంతం చేసేలా రాష్ట్ర నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలోనే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ముఖ్యనాయకులకు జనసమీకరణ బాధ్యతలను అప్పగించినట్లు తెలిసింది. రెండు నుంచి మూడు లక్షల మంది సభకు హాజరయ్యేలా ప్లాన్ చేస్తున్నారు.

# హ్యాకింగ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

కాదు.. ఏకంగా హ్యాకింగ్‌కు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వం ప్రతిపక్ష నేతల కదలికలపై నిఘా ఉంచేందుకు అధునాతన సాంకేతికతను వాడుతోందని ఆరోపించారు. కేవలం ఫోన్లు మాత్రమే కాదు, నేతల నివాసాల్లోని సీసీటీవీ కెమెరాలను కూడా హ్యాక్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మా ఇంట్లో మేము ఏం మాట్లాడుకుంటున్నామో, ఎవరిని కలుస్తున్నామో తెలుసుకోవడానికి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో తాము ట్యాపింగ్ చేశామని ఆరోపించిన వారు, ఇప్పుడు అంతకంటే దారుణమైన హ్యాకింగ్ సంస్కృతికి తెరలేపారని ఆయనంటున్నారు. ఈ హ్యాకింగ్ ఆరోపణల వెనుక ప్రభుత్వం ఉపయోగిస్తున్న కొన్ని ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల గురించి హరీష్ రావు ప్రస్తావించారు. సీసీటీవీలు ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయి ఉండటాన్ని ఆసరాగా చేసుకుని, ఐపీ అడ్రస్‌ల ద్వారా ప్రైవేట్ సంభాషణలను రికార్డ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో ట్యాపింగ్ కేసులో అధికారులు జైలుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు హ్యాకింగ్‌కు సహకరిస్తున్న అధికారులు కూడా భవిష్యత్తులో అదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఒకప్పుడు ఫోన్లలో ట్యాప్ శబ్దాల కోసం వెతుక్కున్న నేతలు, ఇప్పుడు గోడలపై ఉన్న కెమెరాల వైపు అనుమానంగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాజకీయాల్లో ఈ ట్యాపింగ్ వర్సెస్ హ్యాకింగ్ వార్.. రానున్న రోజుల్లో మరింత ఆసక్తికరంగా మారనుంది.

# మెట్రో ప్రభుత్వపరం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించింది. ఎల్అండ్‌టీతో కొద్దిరోజులుగా సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో హెచ్ఎంఆర్ఎల్ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మెట్రోపాలిటన్ ఏరియా పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, హెచ్ఎంఆర్ఎల్ ఎండి సర్ఫరాజ్ అహ్మద్, ఎల్అండ్‌టీ మెట్రో రైలు (హైదరాబాద్)లిమిటెడ్ ఎండీ కేవీబీ రెడ్డి, ఎల్అండ్‌టీ ప్రతినిధి డి.కె.సేన్, ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారు, మెట్రోరైలు మాజీ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి బుధవారం సచివాలయంలో సమావేశమయ్యారు. హెచ్ఎంఆర్ఎల్, ఎల్అండ్‌టీ, ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ మధ్య షేర్ల కొనుగోలు ఒప్పందం కుదిరింది. ఒప్పందంపై సర్ఫరాజ్ అహ్మద్, డి.కె.సేన్, కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఎల్అండ్‌టీ హామీతో ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్‌పై ఉన్న రూ.13,538.53 కోట్ల అప్పును(2026 ఏప్రిల్ 30వ తేదీ నాటికి) తెలంగాణ ప్రభుత్వ హామీతో రీఫైనాన్స్ చేస్తారు. ఈ లావాదేవీకి ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా ఐడీబీఐ క్యాపిటల్ వ్యవహరించగా, లీగల్ అడ్వైజరీ సేవలను సరఫ్ అండ్ పార్టనర్స్ సంస్థ అందించనుంది.

### సీఎంతో ఎల్అండ్‌టీ ఛైర్మన్ భేటీ

ఎల్అండ్‌టీ నుంచి మెట్రోరైలును స్వాధీనం చేసుకునే ఒప్పందానికి ముందుగా ఎల్అండ్‌టీ ఛైర్మన్, ఎండీ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మెట్రోస్వాధీనం సహా పలు అంశాలపై వారిద్దరి మధ్య చర్చలు జరిగాయి. లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్, ఎల్అండ్‌టీ మెట్రోరైలు(హైదరాబాద్) లిమిటెడ్‌లో తనకున్న మొత్తం వాటాను హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్‌కు విక్రయించడానికి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు ఎల్అండ్‌టీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ లావాదేవీ పూర్తయిన తర్వాత ఎల్అండ్‌టీకి.. ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ అనుబంధంగా ఉండదని తెలిపింది. ఈ పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ జూన్ 30 వరకు పూర్తికావొచ్చని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది.

### దశాబ్దంన్నర ప్రయాణానికి ముగింపు

హైదరాబాద్ మెట్రో నుంచి పూర్తిగా వైదొలిగిన ఎల్అండ్‌టీ ఈనాడు, హైదరాబాద్: నగర ముఖచిత్రాన్ని మార్చేసిన హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్ట్‌లో ఒక అధ్యాయం ముగిసింది. 2010లో ఒక కలగా మొదలైన ఈ ప్రయాణంలో నిర్మాణ రంగ దిగ్గజం ఎల్అండ్‌టీ పోషించిన పాత్ర చెప్పుకోతగ్గది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ, ప్రైవేటు ప్రాజెక్ట్‌లో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు, ఆందోళనలు.. వీటన్నింటినీ సర్కారు తోడ్పాటుతో అధిగమించి హైదరాబాద్ వాసులకు ఆధునిక రవాణా వ్యవస్థను పరిచయం చేసింది. నాడు మెట్రోకి పునాది వేసినప్పటి నుంచి నేడు లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే వరకు ఈ సంస్థ ప్రభుత్వంతో కలిసి నడిచింది. మారిన ఆర్థిక సమీకరణాలు, సంస్థ వ్యూహాత్మక నిర్ణయాల్లో భాగంగా మెట్రోలో తన వాటాను విక్రయించి ప్రాజెక్ట్ నుంచి ఎల్అండ్‌టీ వైదొలిగింది. దాదాపు 15 ఏళ్లకుపైగా ఉన్న అనుబంధానికి స్వస్తి పలుకుతూ, హైదరాబాద్ మెట్రో పగ్గాలను పూర్తిగా ప్రభుత్వపరం చేసింది.

### ఇదీ నేపథ్యం...

హైదరాబాద్ మెట్రోరైలు మొదటి దశ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట మేటాస్ కన్సార్షియం టెండర్ దక్కించుకుంది. సత్యం కుంభకోణం అనంతరం.. ఈ టెండర్లను నాటి ప్రభుత్వం రద్దు చేసింది. 2010లో రెండోసారి పిలిచిన గ్లోబల్ టెండర్లలో అతి తక్కువ సర్దుబాటు వ్యయ నిధి రూ.1,458 కోట్లను కోట్ చేసిన ఎల్అండ్‌టీకి టెండర్ దక్కింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్ట్‌గా గుర్తింపు పొందింది. 71 కిలో మీటర్లకుగాను అంచనా వ్యయం రూ.12,132 కోట్లు. మెట్రో నిర్మించి, నిర్వహించి, ఆ తర్వాత ప్రభుత్వానికి అప్పగించాలనేది ఒప్పందం. నిర్మాణంతో కలిపి కాలవ్యవధి 35 ఏళ్లు. మెట్రో డిపోలు, మాల్స్ కోసం కేటాయించిన 269 ఎకరాల్లో రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేసి వీటి ద్వారా 45 శాతం ఆదాయం రాబట్టుకోవాలనేది ప్రణాళిక. ప్రయాణ ఛార్జీల ద్వారా 50 శాతం, ప్రకటనల ద్వారా మిగిలిన 5 శాతం రాబట్టుకోవాలి. రియల్ ఎస్టేట్‌కు కేటాయించిన భూముల లీజు గడువు 50 ఏళ్లు. 2011లో ప్రాజెక్ట్‌కు అయ్యే నిధుల సమీకరణ (ఫైనాన్షియల్ క్లోజర్) అతి తక్కువ కాలంలో చేపట్టి అప్పట్లో ఎల్అండ్‌టీ రికార్డు సృష్టించింది. అప్పటికీ ప్రాజెక్ట్ వ్యయం రూ.16,376 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇందులో బ్యాంకుల కన్సార్షియం నుంచి రూ.11,478 కోట్ల రుణం, ఎల్అండ్‌టీ తన ఈక్విటీ వాటా రూ.3,440 కోట్లు, కేంద్రం ఇచ్చే సర్దుబాటు వ్యయ నిధి రూ.1,458 కోట్లు ఉన్నాయి. మొదటి దశ 2017 నవంబరు 29న అందుబాటులోకి వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తయ్యేనాటికి రూ.5వేల కోట్లు అదనంగా వ్యయం పెరిగింది.

# బీఆర్ఎస్.. బీజేపీ రేవంత్ టార్గెట్!

(మొదటి పేజీ తరువాయి)

రెండుసార్లు లేఖ రాశారు. 9 నెలలు అయినా కాళేశ్వరంపై సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వంలో కదలిక లేదని అంటోంది కాంగ్రెస్. దీంతో ఇప్పుడు మరోసారి వ్యూహాత్మకంగా సీబీఐ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. త్వరలోనే సీబీఐ డైరెక్టర్‌ను కలిసేందుకు సిద్ధమవుతున్నారట. కాళేశ్వరం రీడిజైనింగ్ పేరుతో వేల కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై విచారణ జరిపించాలని రిక్వెస్ట్ చేయనున్నారట సీఎం రేవంత్.

### ఇద్దరినీ డిఫెన్స్‌లోకి పడేసే యత్నం

రేవంత్ రెడ్డి..సీబీఐ అస్త్రాన్ని ప్రయోగించడం వెనుక..ఇటు బీఆర్ఎస్ అటు బీజేపీలను ఏకకాలంలో డిఫెన్స్‌లోకి నెట్టాలన్నదే మెయిన్ స్కెచ్ అంటున్నారు. ఒకవేళ కేంద్రం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే.. రాజకీయంగా రేవంత్‌కు వరంగా మారనుందన్న టాక్ నడుస్తోంది. బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటే..అన్న ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళొచ్చన్నది రేవంత్ రెడ్డి ప్లాన్‌గా చెబుతున్నారు. ఇప్పటికే ఢిల్లీలో దోస్తీ-గల్లీలో కుస్తీ అంటూ..ఎప్పటికప్పుడు ఆ రెండు పార్టీలపై విమర్శలు చేస్తున్న సీఎం రేవంత్.. సీబీఐ విచారణకు పట్టుబడుతూ బీజేపీకి అగ్నిపరీక్ష పెడుతున్నారట. రేవంత్ ఒత్తిడితో..సీబీఐ విచారణ చేస్తే..బీఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేయొచ్చు. ఒకవేళ సీబీఐ దర్యాప్తునకు ఆదేశించకపోతే బీజేపీకి..కేసీఆర్ సీక్రెట్ ఫ్రెండ్ అని ఎక్స్‌పోజ్ చేయవచ్చనేది రేవంత్ పొలిటికల్ ఫార్ములాగా చర్చించుకుంటున్నారు. సీబీఐ విచారణకు ఆదేశించే విషయంలో కేంద్రం నుంచి ఆశించిన స్పందన లేకపోతే..అవసరమైతే..సుప్రీంకోర్టు గడప తొక్కేందుకు కూడా రెడీ అవుతోందట రేవంత్ సర్కార్. సీబీఐ విచారణ కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసి..జాతీయ స్థాయిలో చర్చ జరిగేలా చేయాలన్న ఆలోచన కూడా చేస్తున్నారట. ఓవైపు కాళేశ్వరం రిపేర్లు అంటూ హడావుడి చేస్తున్నారు. ఆర్ఎడీ మరమ్మత్తుల కోసం కమిటీని కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు సీబీఐ దర్యాప్తు చేయాలని పట్టుబడుతున్నారు. ఇలా కాళేశ్వరం చుట్టూ జరుగుతున్న రాజకీయాలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. సీబీఐ ఎంట్రీ ఇస్తే కేసీఆర్ అండ్ టీమ్‌కు కష్టాలు. కేంద్రం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే..ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు..అది కాంగ్రెస్‌కు రాజకీయంగా వరం.! రెండింటిలో ఏది జరిగినా..తనకే ప్లస్ పాయింటనేది రేవంత్ అంచనాగా చెబుతున్నారు.

# ఐదింటిలో మేమే గెలుస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురవేయడం తథ్యమని స్పష్టంచేశారు. ప్రధాని బుధవారం ఉత్తరప్రదేశ్‌లో పర్యటించి పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించి హర్దోయిలో జరిగిన సభలో ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు ఈసారి నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని, గత ఏడు దశాబ్దాల్లో ఇది కనీసం కలలో కూడా ఊహించని పరిణామం అని చెప్పారు. ప్రజాస్వామ్య వేడుకలో నేడు ఒక ముఖ్యమైన రోజు అని ఉద్ఘాటించారు.

### పశ్చిమ బెంగాల్ ప్రజలకు కృతజ్ఞతలు

బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్‌లో జరిగినట్లుగానే రెండో దశ పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ జరుగుతోందని మోదీ తెలిపారు. పోలింగ్ బూత్‌ల ముందు ఓటర్లు బారులు తీరిన దృశ్యాలు సోషల్ మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నాయని చెప్పారు. తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలనే ప్రజల ఉత్సాహాన్ని ఈ ఓటింగ్ ప్రతిబింబిస్తోందని స్పష్టంచేశారు. బెంగాల్‌లో ఈసారి భయానికి తావులేని వాతావరణంలో ప్రజలు ఓటు వేస్తున్నారని పేర్కొన్నారు. ఇది దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య బలోపేతానికి ఒక శక్తివంతమైన చిహ్నమని వ్యాఖ్యానించారు. హక్కుల పట్ల అవగాహన కలిగి, పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్న పశ్చిమ బెంగాల్ ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే చరిత్రాత్మక, నిర్ణయాత్మక విజయం సాధించిందని మోదీ గుర్తుచేశారు. తాజాగా గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అద్భుత విజయం సొంతం చేసుకుందని తెలిపారు. దాదాపు 85 శాతం మున్సిపాల్టీలు, పంచాయతీలు బీజేపీకే దక్కాయన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ అఖండ విజయం తథ్యమని పునరుద్ఘాటించారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలకు ఆ పార్టీ వ్యతిరేకమని ఆరోపించారు. ఉత్తర ప్రదేశ్ ప్రజలను దూషించే డీఎంకే వంటి పార్టీలతో చేతులు కలిపిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా సమాజ్‌వాదీ పార్టీ ఓటు వేసిందని ఆక్షేపించారు.

### గంగా ఎక్స్‌ప్రెస్ వే ప్రారంభం

ఉత్తరప్రదేశ్‌లో 594 కిలోమీటర్ల గంగా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రదాని మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఆ ఆరు వరుసల అత్యాధునిక రహదారి మీరట్, ప్రయాగ్‌రాజ్‌లను అనుసంధానిస్తుంది. ఈ హైస్పీడ్ కారిడార్ ఉత్తరప్రదేశ్ అంతటా అనుసంధానాన్ని గణనీయంగా పెంచుతుందని, పారిశ్రామిక పెట్టుబడులు, లాజిస్టిక్స్, వ్యవసాయ మార్కెటింగ్, ప్రాంతీయ సమతుల్యతకు ఊతం ఇస్తుందని అధికార వర్గాలు వెల్లడించాయి. పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్య(పీపీపీ) మోడల్ కింద గంగా ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. ఇందులో 3.2 కిలోమీటర్ల ఎయిర్‌స్ట్రిప్ కూడా ఉంది. వాయుసేన విమానాలు అత్యవసర సమయాల్లో దిగేందుకు దీనిని నిర్మించారు.

### వారణాసిలో మోదీ రోడ్ షో

ప్రధాని మోదీ బుధవారం ఉదయం తన సొంత నియోజకవర్గం వారణాసిలో భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు స్వాగతం పలికారు. అలాగే కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని మోదీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రాలు పఠించారు. మోదీకి స్థానిక నాయకులు త్రిశూలం, ఢమరుకం, సంప్రదాయ కండువా బహూకరించారు. బాబా విశ్వనాథ్ ఆలయంలో పూజలు చేయడం, శివ లింగాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. దేశ పౌరుల సుఖ సంతోషాల కోసం విశ్వనాథుడిని ప్రార్థించానని తెలిపారు. కాశీ విశ్వనాథ్ కారిడార్ వద్ద చిన్నారులతో మోదీ సంభాషించారు.

# రెండో దశ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

రెండో దశ పోలింగ్ శాతాలను కలుపుకుంటే సగటును 92.84 శాతం పోలింగ్ నమోదైంది. ఇది రాష్ట్రచరిత్రలోనే అత్యధిక ఓటింగ్ శాతమని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గతంలో 2011లో 84.72 శాతం పోలింగ్ నమోదైంది. బుధవారం రెండో దశలో 142 స్థానాలకుగాను బుధవారం 40వేలకుపైగా పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు బారులు తీరి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పూర్బ బర్ధమాన్ జిల్లాలో అత్యధికంగా 93.78 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో 88.59 శాతం పోలింగ్ నమోదైంది. భవానీపూర్ నుంచి పోటీచేస్తున్న 71 ఏళ్ల ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ఉదయం నియోజకవర్గంలోని చక్రబేరియా ప్రాంతంలోని 70వ నంబర్ వార్డులో పోలింగ్ కేంద్రంలో ఓటేసి బయటికొచ్చి కూర్చున్నారు. అదే సమయానికి మమతపై పోటీకి దిగిన బీజేపీ సువేంధు అధికారి అక్కడికి వచ్చారు. కానీ ఇద్దరి మధ్యా ఎలాంటి సంభాషణ జరగలేదు. ఈమెకు ఒక్కరు కూడా ఓటేయబోరు అని సువేంధు వ్యాఖ్యానించారు. పానీహటిలో బీజేపీ మహిళా అభ్యర్థి, ఆర్జీకర్ బోధనాస్పత్రిలో హత్యోదంతంలో బాధిత వైద్యురాలి తల్లి రత్నా దేబ్‌నాథ్ కారును టీఎంసీ కార్యకర్తలు అడ్డుకుని నిరసనతెలిపారు. బసంతిలో తమ కారును టీఎంసీ గూండాలు అడ్డుకుని డ్రైవర్‌ను కొట్టారని బీజేపీ అభ్యర్థి బికాశ్ ఆరోపించారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్‌పీఎఫ్‌జవాన్లు గూండాల్లా ప్రవర్తిస్తూ మహిళా ఓటర్ల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని టీఎంసీ ఆరోపించింది.

# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్

## సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 29: కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని, ఎన్నికల వేళ చెప్పిందొకటి.. అధికారం లోకి వచ్చాక చేసేదొకటి అని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. తాలు పేరిట తరుగు తీస్తే తోలు తీస్తా అన్న సీఎం రేవం త్ రెడ్డి.. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి చూడాలని హితవు పలికారు. పంటల కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు బుధవారం బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాలకు వరిధాన్యం కుప్పలు తెప్పలుగా వస్తున్నా ఇంకా కొనుగోళ్లు ఎందుకు మొదలుపెట్టలేదని ప్రశ్నించారు. మిల్లుల దగ్గర కూడా బస్తాకు కిలో, రెండు కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని, ఎండల్లో రైతులు మాడిపోతున్నా ప్రభుత్వానికి సోయి లేదా అని నిలదీశారు. మాట ఇచ్చిన ప్రకారం సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వెంటనే ధాన్యం డబ్బులతో పాటే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పొద్దుతిరుగుడు రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? అని ప్రశ్నించా రు. 20 రోజులుగా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం పావువంతు మాత్రమే పొద్దుతిరుగుడు కొనుగోలు చేసిందని, మిగతా 1.20 లక్షల క్వింటాళ్లను రాష్ట్ర ప్రభుత్వమే బేషరతుగా కొనాలని డిమాండ్ చేశారు. శనగ రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు శనిలా మారాయని, కేంద్రాల్లో కొర్రీలు పెట్టి పూర్తిగా కొనుగోళ్లు నిలిపివేశారని తెలిపారు. శనగలకు మద్దతు ధర రూ. 5,875 ఉంటే, ప్రభుత్వం కొనకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు మూడు, నాలుగు వేలకే రైతులు అమ్ముకునే దుస్థితి వచ్చిందని స్పష్టం చేశారు. జొన్నల కొనుగోలు కేంద్రాలు ఇంకెప్పుడు ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. కనీస మద్దతు ధర రూ. 3371 ఉంటే, ప్రైవేటు వ్యక్తులకు కేవలం రూ. 2500కే రైతులు నష్టపోతూ అమ్ముకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించిన మొక్కజొన్న రైతులపై వివక్ష ఎందుకని నిలదీశారు. ఎకరాకు 26.50 క్వింటాళ్లే కొంటామనే నిబంధనను సడలించాలని సూచించారు. ఎకరాకు 30 నుంచి 40 క్విం టాళ్ల మొక్కజొన్న పండితే మిగతా పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలి? అని నిలదీశారు. తక్షణమే అన్ని రకాల పంటలను మద్ద తు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని హరీష్‌రావు హెచ్చరించారు.

# 'రాహుల్ బంధు' జోరు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును గందరగోళంలోకి నెడుతున్నారన్నారు. విద్యార్థులు కాలేజీ చదువులకు దూరమయ్యే పరిస్థితి కాంగ్రెస్ పాలనలో నెలకొన్నదని కేటీఆర్ అన్నారు. ఫీజు రీయిం బర్స్‌మెంట్ పథకం గతంలో కాంగ్రెస్ సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకమని, బీఆర్ ఎస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగించిందన్నారు. కానీ ఈరోజు కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా, కాలేజీలకు రాకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు హైకోర్టుకు వెళ్తే ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో, మీరు కాలేజీ వాళ్లు తల్లిదండ్రుల దగ్గర వసూలు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని, ఇలాం టి తీర్పు వచ్చిన తర్వాత విద్యార్థుల కాలేజీ చదువులు అంధకారంలో కూరుకుపోయినా కూడా ప్రభుత్వానికి సిగ్గు అనిపించడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగానికి విపరీతమైన ప్రాధాన్యతనిచ్చి గురుకుల పాఠశాలల నుంచి ఫీజు రీయిం బర్స్‌మెంట్ వరకు అన్నిరంగాల్లో విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు.

### ఆ జిల్లాకైనా మంచి చేశారా..

ఎవరు అధికారంలోకి వచ్చినా రైతు బంధు ఆగదని గతంలో కొందరు మాట్లాడారని, కానీ రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత రైతుబంధు పూర్తిగా ఆగిపోయిందని, చివరికి రైతన్నలకు యూరియా బస్తాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. పండించిన ధాన్యంతో పాటు ఇతర పంటలను కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్‌దన్నారు. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ధాన్యం, మక్కలు, శనగలు, జొన్నల వంటి పంటల కొనుగోళ్లు దాదాపుగా నిలిచిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవకుండా, రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించకుండా కేవలం బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఈ కార్యక్రమాలను నిలిపివేస్తున్నారని అన్నారు. రైతుల గురించి సీఎం స్పీచ్‌లు, డైలాగ్‌లు కొడుతున్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి పాలమూరు బిడ్డను, ప్రజల గోస తీరుస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి కనీసం మహబూబ్‌నగర్ జిల్లాకైనా ఒక్క మంచి పని చేశాడా అన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడని, కేసీఆర్ పరిపాలన గురించి తెలంగాణలో ఏ పల్లెను అడిగినా చెబుతారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మూ డు నెలల్లో అమలు చేస్తానని చెప్పి, 30 నెలల తర్వాత కూడా అవి అమలు చేయకుండా అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. మూడు నెలలు కాదు, 30 నెలలైనా పథకాలు అమలు కాలేదంటే ఆ పథకాలనుగాని, ఆ వ్యక్తినిగాని ఏమనాలి అని ప్రశ్నించారు.

### రాష్ట్రంలో 'రాహుల్ బంధు' జోరు..

పెండింగ్ ప్రాజెక్టుల్లో కనీసం పాలమూరు- ప్రాజెక్టులో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయడం లేదని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టు కావడంతో దాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతిసారి అప్పుల కారణంగా అభివృద్ధి చేయలేమని సాకులు చెబుతున్నారని, కానీ గత ప్రభుత్వం తెచ్చి న ప్రతి అప్పు ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించిందన్నారు. కానీ ఈ ప్రభు త్వం మూడు లక్షల 80 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకుని ఒక్క రూపాయి పనీ చేయలేదన్నారు. అడ్డగోలుగా అప్పులు తెచ్చి రైతుబంధు వంటి పథకాలను పక్కనపెట్టి 'రాహుల్ బంధు'ను మాత్రం జోరుగా నడిపిస్తున్నారని కేటీఆర్ అన్నా రు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాణాలు పణంగా పెట్టి సాధించిన నాయకుడు కేసీఆర్ అని, కాంగ్రెస్ లాగా 420 అబద్ధపు హామీలతో ప్రజలను కేసీఆర్ ఎప్పుడూ మోసం చేయలేదని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టకపోయినా రైతుల సంక్షేమం కోరి రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి 11 విడతల్లో రూ. 73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లోకి వేశామని గుర్తుచేశారు. గతంలో కొందరు రైతు బంధు కేసీఆర్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అని హేళనగా మా ట్లాడారని, మరి ఇవాళ రాష్ట్రంలో రైత బంధు పరిస్థితి ఏమైందో వారు సమాధానం చెప్పాలని నిలదీ శారు. కత్తి వారికిచ్చి యుద్ధం మాత్రం మమ్మల్ని చేయమంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్రం లో ప్రస్తుతం బిడ్డ పెళ్లి చేయాలన్నా, వ్యాపారం ప్రారంభించాలన్నా సామాన్యుడి దగ్గర చిల్లిగవ్వ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# దిగ్బంధనం దీర్ఘకాలికం!

## ఇకపై మంచివాడిగా ఉండను: ట్రంప్

## మా సహనానికీ పరిమితులున్నాయ్: టెహ్రాన్

వాషింగ్టన్, దుబాయ్: ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని దీర్ఘకాలం కొనసాగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యోచిస్తున్నారు! ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని తమ అధికారుల బృందాన్ని ఆదేశించారు. సుదీర్ఘ దిగ్బంధనం ద్వారా ఇరాన్‌ను ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి చేసి.. అణ్వస్త్ర ప్రణాళికలను పక్కనపెట్టేలా ఒప్పించాలన్నది ఆయన వ్యూహంగా తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి సమావేశాల్లో ట్రంప్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ కథనంలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇరాన్ దీటుగా స్పందించింది. దిగ్బంధనాన్ని పొడిగిస్తే.. మునుపెన్నడూ లేనంత తీవ్రస్థాయి సైనిక చర్యతో విరుచుకుపడతామని అమెరికాను హెచ్చరించింది. తమ సహనానికి పరిమితులు ఉంటాయని పేర్కొంది. ఇరాన్ ప్రభుత్వ సంబంధిత 'ప్రెస్ టీవీ'లో ఈ మేరకు కథనం వెలువడింది. మరోవైపు- అమెరికా మళ్లీ దాడులకు దిగితే.. పశ్చిమాసియా వ్యాప్తంగా తమ అనుకూల గ్రూపులు రంగంలోకి దిగుతాయని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా భారీ నౌకలను సముద్రంలోనే తగలబెట్టేస్తామని హెచ్చరించింది.




## పది ఫలితాల్లో ఎండపల్లి మండల విద్యార్థుల ప్రభంజనం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), ఏప్రిల్ 29:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఎస్ఎస్ సి పరీక్షా ఫలితాలలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 220 మంది విద్యార్థినీ, విద్యార్థు లు పరీక్షలు రాయగా, 215 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, మండల వ్యాప్తంగా 97% ఉత్తీర్ణత నమోదైనట్లు మండల విద్యాధికారి వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 550 మార్కులకి పైగా 9 మంది విద్యార్థులు సాధించారన్నారు. రాజారాంపల్లిలోని అక్షర హై స్కూల్ విద్యార్థిని ఎం. విభశ్రీ 566, పాతగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సహశ్రిత 558 మార్కులు సాధించి మండల వ్యాప్తంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని స్పష్టం చేశారు.



## SSC..2026 ఫలితాలలో శ్రీ రామ విద్యార్థుల ప్రభంజనం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 29**




2025-26 పదవ తరగతి ఫలితాలలో మంచిర్యాల జిల్లా స్థానిక బెల్లంపల్లి లోని శ్రీ రామ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. 580 మార్కులతో ఓ. స్నిగ్ధ టౌన్ టాప్ తో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఎం. శ్రీవిద్య 576 మార్కులు, ఎం. వరుణ్ సాత్విక్ 576 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మేడం, ఏజీఎం అరవిందరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్, డీన్ సతీష్, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాస్ , ప్రైమరీ ఇంచార్జ్ సౌజన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పల్లవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల
- ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు ):**

నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

### పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## నేడే బీర్ పూర్ నరసిహస్వామి జయంతి వేడుకలు


**బీర్పూర్, ఏప్రిల్29 (ప్రజా తీర్పు)**

బీర్ పూర్ మండల కేంద్రం లో కొలు వైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈ వో శ్రీనివాస్ తెలియ జేసినారు తేది:30-04-2026 గురు వారం రోజున శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి సందర్బంగా ఉదయం 7 గంటలకు స్వామి వారి అభిషేకం, అనంతరం స్వామి దర్శనాలు తీర్థ ప్రసాద వితరణ మరియు సాయంత్రం 06-00 గంటలకు శ్రీ స్వామి వారి స్థంభోద్భవ కార్యక్రమం నిర్వహించడం జరుగును. కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొని తరించగలరు. ఇట్లు దేవస్థాన కార్యనిర్వాహనాధికారి మరియు ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ తెలియ జేసినారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 29**




నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హత కలిగి ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల విస్తరణలో భాగంగా బావురావుపేట గ్రామం నుండి కత్తెరసాల వరకు 5 కోట్ల రూపాయలు, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు 26 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బోర్ వెల్ ల ఏర్పాటు ద్వారా నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. చెన్నూరు పరిధిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో దాదాపు 5 వేల 500 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఈ విడతలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులకు దశలవారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని జూన్ మాసంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్.టి.సి. కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి హక్కులను రక్షించేందుకు కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా జర్మన్ భాషను నేర్పించి ఉద్యోగ కల్పన దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, తహసిల్దార్లు రాఘవేంద్రరావు, వనజ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి చెన్నూరు మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పదవతరగతి తరగతి ఫలితాలలో జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు 98.39 శాతం ఉత్తీర్ణత

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు ):**

పదవ తరగతి ఫలితాలలో గిరిజన ఆశ్రమ పాఠ శాలల విద్యార్థులు 98.39 శాతం ఉత్తీర్ణతతో ఘన విజయమం సాధించారు. జిల్లాలో మొత్తం 17 ఆశ్రమ పాఠశాలలో 13 ఉన్నత పాఠశాలలు కలవు. వాటిలో ఐదు బాలికలు ఎనిమిది బాలుర పాఠశాలలు కలవు. వాటిలో మొత్తం 436 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా వారిలో 429 మంది విద్యార్థులు అనగా 98.39 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి తోడ్పడినటువంటి ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధన సిబ్బందికి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి పాఠశాల నుండి ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందించారు. నిర్మల్ జిల్లాలో విద్యనభ్యసిస్తున్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిర్మల్ జిల్లా విద్యాధికారి భోజన్న, ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, నిర్మల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జాదవ్ అంబాజీ ని అభినందించారని ఎ సి ఎం ఓ రాథోడ్ శివాజీ, జిల్లా క్రీడల అధికారి బుక్య రమేష్ తెలిపారు. నిర్మల్ జిల్లాలో అన్ని వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులలో అత్యధిక మార్కులు పొందినటువంటి ఖానాపూర్ గిరిజన బాయ్స్ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి లావుడ్య వంశీ 575/600 సాధించడంతో ప్రత్యేకంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ అభినందించారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీశాసనసభ్యులు గడ్డిగారి విఠల్ రెడ్డీ


**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 29**

నిర్మల్ జిల్లా తానూరు మండలంలోని హిపనెల్లి గ్రామంలో గౌరవ పిల్లోడే పోసాని సిద్దు, గారి ఇందిరమ్మ ఇల్లు,సర్పంచ్ చంద్రే గంగసాగర,శివరాంగారి, చేతుల మీదుగా ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.మాజీశాసభ్యులు మాట్లాడుతూ,మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరామ్మా ఇండ్లను మంజూరు చేయడం జరిగింది.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుంది అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,గారికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు గారికి ముధోల్ నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ రాజన్న మాజీ ఆత్మ చైర్మన్ పోతరెడ్డి, ఉపసర్పంచ్ గంగాధర్,వార్డు మెంబర్లు దత్తు,సాయినాథ్, రాజు మరియు వీడీసీ అధ్యక్షులు శివరాజ్,మాజీ సర్పంచ్ శ్యాం పటేల్ సీనియర్ నాయకులు పీరాజీ,మరియు దత్తురాం, అశోక్ మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు మరియు తదితరులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్ష లొ మాసాయిపేట మండల టాపర్‌గా సాయి రూప

**(వంజరపు) ఎల్లం, ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) ఏప్రిల్ 29**





మెదక్ జిల్లా మాసాయిపేట మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షల్లో 61 మందిపరీక్షకు హాజరు అవ్వగా 60 మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు .దీనిలో మండల్ టాపర్గా అత్యధిక మార్కులు సాధించిన సాయి రూప 549 మండల్ టాపర్గా నిలిచింది . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేట మరొక విద్యార్థి ఎ.శ్రావణి 542 మార్కులు సాధించి పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. మూడవ స్థానంలో 531 రోహిత్ తృతీయ స్థానంలో నిలవడం జరిగింది ఈ విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు అభినందించారు.



## ఉపాధి హామీ కూలీగా మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి

**మంథని, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు)**


మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి ఉపాధి హామీ పనుల్లో కూలీగా పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షించారు. గ్రామ అభివృద్ధికి సేవలందించి ప్రస్తుతం సాధారణ కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులు చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ ప్రజలతో కలిసి పనులు చేస్తూ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందడం ద్వారా కష్టపడి పనిచేసే వారి జీవన పరిస్థితులను దగ్గరగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పటికీ సాధారణ ప్రజలతో మమేకమై పనిచేయడం అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు.

# సిద్ధార్థ స్కూల్స్‌కు 100 శాతం ఫలితాలు... మరోసారి ఘన విజయం

- జిల్లా టాపర్ గా కే. విశ్వక్సేన్

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 29**

సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పదో తరగతి ఫలితాల్లో మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచింది. 2025-26 విద్యాసంవత్సరానికి ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల్లో సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి సంస్థ ప్రతిష్ఠను మరింతగా నిలబెట్టారు. మొత్తం 452 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ విజయాన్ని అందుకున్నారు. ఇందులో 592 మార్కులతో కే. విశ్వక్సేన్ జిల్లా టాపర్ గా ప్రభంజనం సృష్టించాడు. అలాగే 570 మార్కులకు పైగా 31 మంది, 560 మార్కులకు పైగా 74 మంది, 550 మార్కులకు పైగా 122 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం విశేషం. సిద్ధార్థ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు కేవలం ఉత్తీర్ణతతోనే కాకుండా, అత్యుత్తమ మార్కులతో జిల్లా స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రతి ఏటా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ సిద్ధార్థ విద్యాసంస్థలు విద్యారంగంలో తనదైన ముద్ర వేస్తున్నాయి. విద్యార్థులకు పాఠ్యాంశాలపై పట్టు కల్పించడంతో పాటు, కాన్సెప్ట్ ఆధారిత బోధన, నిత్య పరీక్షలు, ప్రత్యేక శ్రద్ధ,



సందేహ నివృత్తి తరగతులు, సబ్జెక్ట్ వారీ మానిటరింగ్ వంటి విధానాలతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేక శిక్షణ అందించడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను స్కూల్ చైర్మన్ దాసరి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ మరిన్ని విజయాలను అందించేందుకు కట్టుబడి ఉంటామని ఆయన తెలిపారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 29**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మాధారం గ్రామ పంచాయతీ పరిధిలో టి బీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అక్కడ హాజరైన పేషెంట్ లతో ప్రోగ్రాం అధికారి డా. సుధాకర్ నాయక్ మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణ కై ఈ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు, క్షయవ్యాధి వ్యాప్తి చెశీదకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని దీంట్లో భాగంగా పోస్టర్లని అవగాహన కొరకు ప్రోగ్రాశీ అధికారి డా. సుధాకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డా. జాన్సిరాణి, సర్పంచు లక్ష్మినారాయణ, పంచాయతీ సెక్రటరి అల్లాఉద్దీన్, టి బీ సూపర్వైజర్ శశికాంత్ విడుదల చేసి గ్రామ పంచాయతి ముందు ఆవిష్కరించారు మరియు అక్కడ ఉన్న పేషంట్లతో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు.తగిన జాగ్రత్తలు లక్షణాల గురించి వివరించారు సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్ పాల్గొన్నారు.అవసరమైన వారికి 82,ఎక్సరే టెక్నీషియన్ పవన్ ఫొరటబుల్ హ్యాండ్ ఎక్సరే ద్వారా 74 మందికి, తెమడ పరీక్ష కొరకు 10మందివి తీసుకోవడం జరిగింది కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ తార, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ హాకీం,ఎన్ ఎం లు పుష్పలత,పద్మ, స్రవంతి ఆశ కార్యకర్తలు కవిత,జయ,మల్లేశ్వరి,లక్ష్మి, సావిత్రి,వైఆర్ జి కేర్,ఎల్, డబ్ల్యూ,ఎస్,సరళ,పార్వతి పాల్గొన్నారు.

# విలువలు కూలిపోతున్న నాలుగవ స్తంభం...?

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 29**

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా మీడియాను "నాలుగవ స్తంభం"గా పిలవడం యాదృచ్ఛికం కాదు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు ప్రజల గొంతుకగా నిలబడే శక్తి మీడియాకే ఉంది. ఒకప్పుడు ఈ రంగం నిజాయితీ, బాధ్యత, ప్రజా ప్రయోజనం అనే విలువలపై నడిచింది. సమాజంలో అన్యాయం, అవినీతి, అసమానతలను బయటపెట్టి ప్రజల్లో చైతన్యం నింపడం దీని ప్రధాన లక్ష్యం. అయితే కాలక్రమేణా ఈ విలువలు క్షీణిస్తున్నాయనే భావన కలుగుతోంది. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల విస్తరణతో సమాచారం వేగంగా వ్యాపిస్తున్నా, నాణ్యత మరియు నైతికత పరంగా పెద్ద సవాళ్లు ఎదురవుతున్నాయి.

### గతం జం వర్తమానం

ఒకప్పుడు పత్రికా రంగంలో పనిచేసేవారికి ఉన్న గౌరవం వేరే స్థాయిలో ఉండేది. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పనిచేసే జర్నలిస్టులు పరస్పర విభేదాలు ఉన్నా వాటిని లోపలే చర్చించి పరిష్కరించుకునే సంస్కృతి ఉండేది.వృత్తి గౌరవం అన్నది వ్యక్తిగత విభేదాల కంటే పైగా ఉండేది. కానీ నేడు పరిస్థితి మారింది. ఒకరిపై ఒకరు పత్రికల ద్వారానే విమర్శలు చేసుకోవడం, వ్యక్తిగత విభేదాలను వార్తలుగా మలచడం, సోషల్ మీడియాలో పరస్పరం విమర్శించుకోవడం వంటి పరిణామాలు పెరుగుతున్నాయి. ఇది పత్రికా రంగం విశ్వసనీయతను దెబ్బతీస్తోంది. అక్రిడిటేషన్ వివాదాలు వృత్తి ప్రతిష్ఠకు ముప్పు

ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో, ముఖ్యంగా మహబూబాబాద్ వంటి ప్రాంతాల్లో అక్రిడిటేషన్ అంశంపై జర్నలిస్టుల మధ్య తలెత్తుతున్న వివాదాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ వివాదాలు వ్యక్తిగత స్థాయిని దాటి పబ్లిక్ డొమైన్‌లోకి రావడం మరింత ఆందోళనకరం.పత్రికల్లోనే ఒకరిపై ఒకరు వార్తలు రాయడం వృత్తి నైతికతకు విరుద్ధం.సమస్య ఎక్కడ ఉంది? సమస్య వ్యక్తులలో కాదు, వ్యవస్థలో, విలువల లోపంలో ఉంది. వృత్తి నైతికత క్షీణించడం సీనియర్ జర్నలిస్టుల మార్గదర్శకత్వం తగ్గడం సోషల్ మీడియా ప్రభావం పోటీ పేరుతో పరస్పర అవమానాలు ఇవి అన్నీ కలిసి పత్రికా రంగాన్ని బలహీనపరుస్తున్నాయి. పరిష్కారం ఏమిటి? ఇక్కడ విమర్శతో పాటు పరిష్కారం కూడా అవసరం, స్వీయ నియంత్రణ జర్నలిస్టులు తమ మధ్య సమస్యలను పబ్లిక్‌కు తీసుకెళ్లకుండా లోపలే పరిష్కరించుకోవాలి. సీనియర్‌ల బాధ్యత, అనుభవజ్ఞులు ముందుకు వచ్చి మధ్యవర్తిత్వం చేయాలి.వృత్తి నైతిక విలువలు: నిజాయితీ, సమగ్రత, పరస్పర గౌరవం పునరుద్ధరించాలి. సంఘటిత చర్చలు,జర్నలిస్టు సంఘాలు సక్రమంగా వ్యవహరించి వివాదాలను తగ్గించాలి.సోషల్ మీడియా నియంత్రణ: వ్యక్తిగత విమర్శలకు కాకుండా వృత్తి ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పత్రికా రంగం ఒక సాధారణ వృత్తి కాదు, అది ప్రజల విశ్వాసంపై నిలబడే బాధ్యత. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, విభేదాలను బహిర్గతం చేస్తూ పోతే "నాలుగవ స్తంభం" అనే గౌరవం క్రమంగా కూలిపోతుంది. అయితే ఇంకా ఆలస్యం కాలేదు. కలం కార్మికులు తమ బాధ్యతను గుర్తించి, వృత్తి విలువలను పునరుద్ధరించి, పరస్పర గౌరవంతో ముందుకు సాగితేనే మీడియా మళ్లీ తన గౌరవాన్ని పొందగలదు. "కలం శక్తి సమాజాన్ని నిర్మించగలదు. అదే కలం విభజిస్తే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది."



**గొడుగు శ్రీనివాస్ , సీనియర్ జర్నలిస్ట్**

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రతిరూపం... టి. ప్రవీణ్ కు డీఎస్పీ పదోన్నతి

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 29**



రాష్ట్ర ప్రభుత్వం 35 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా పదోన్నతులు కల్పించిన నేపథ్యంలో, టి. ప్రవీణ్ కుమార్‌కు లభించిన ఈ పదోన్నతి ప్రత్యేకంగా చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. ప్రవీణ్ కుమార్‌కు ఈ ప్రమోషన్ రావడం పట్ల సహచరులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీసీ నస్పూర్ బెల్లంపల్లి రూరల్ మరియు చెన్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన సమయంలో ఆయన చూపిన సేవలు ప్రజల మనసులను గెలుచుకున్నాయి. సమస్యల పరిష్కారంలో చురుకుదనం, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం, చట్ట పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం వంటి లక్షణాలు ఆయనను ప్రత్యేక అధికారిగా నిలబెట్టాయి. "ఫ్రెండ్లీ పోలీస్" అనే భావనకు నిజమైన ప్రతిరూపంగా నిలిచిన టి. ప్రవీణ్ కుమార్, సాధారణ ప్రజలతో దగ్గరగా మెలుగుతూ వారి సమస్యలను వినిపించి తక్షణ పరిష్కారం చూపడంలో ముందుండేవారు. అందుకే ఆయనకు ప్రజల్లో విశేషమైన ఆదరణ లభించింది. ఈ పదోన్నతి ఆయన కృషికి లభించిన సరైన గుర్తింపుగా ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్తులో డీఎస్పీగా మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతారని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# పేరుకే పచ్చదనం ప్రకృతి పట్టించుకోని పంచాయితీ అధికారి

### అధ్వనంగా నర్సరీల నిర్వహణ

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, భైంసా ప్రజా తీర్పు) ఏప్రిల్ 29**

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది, ఇందుకోసం ప్రతి ఏటా లక్షల రూపాయల నిధులను కూడా వెచ్చిస్తోంది,అయితే, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నర్సరీల నిర్వహణ అధ్వానంగా తయారైందని, ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,?నిదర్శనంగా దొడర్నా గ్రామం. కుబీర్ మండలం దొడర్నా గ్రామపంచాయతీలోని నర్సరీ పరిస్థితి అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది, అక్కడ కనీసం ఒక్క మొక్క కూడా సరిగ్గా పెరగలేదు, మొక్కలు నాటాల్సిన కవర్లు చిరిగిపోయి, అందులోని మట్టి అస్తవ్యస్తంగా పడి ఉంది, నర్సరీ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలతో నిండి, నిర్వాహణ లేమితో దర్శనమిస్తోంది.ప్రశ్నిస్తున్న గ్రామస్తులు ,ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు ఎక్కడికి వెళ్తున్నాయని, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే నర్సరీలు ఇలా తయారయ్యాయని స్థానికులు మండిపడుతున్నారు, లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన నర్సరీలు ఇలా ఉంటే, ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందని వారు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# చలి వేంద్రన్ని ప్రారంభించిన ముదోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 29**

భైంసా పట్టణంలోని మాజీ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి గారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని,ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్,ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో గొప్ప సేవ అని తెలిపారు. ప్రజల ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలు సాధ్యమైనంత వరకు పనులు త్వగతిన పూర్తి చేసుకొని ఇంట్లో ఉండాలి అని పేర్కొన్నారు.ప్రజల మనిషి రావుల సువర్ణ పోశెట్టి తమ వంతుగా ప్రజలకు సేవ కార్ర్యమాలు చేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈరోజు చలివేంద్రం ప్రారంభించి సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తూ, డాక్టర్,ముత్యం రెడ్డి, కౌన్సిలర్ నిమ్మల్ ప్రవీణ్, మరియు కౌన్సిలర్లు స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



# అందరిని చల్లంగా చూడు తల్లి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజాయ్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 29.**

జగిత్యాల పట్టణం లో పుల్ల వారి రేణుక ఎల్లమ్మ పట్నాలు బోనాలు జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయతో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు నిండుగా పండాలి అని, అందరూ ఆరోగ్యం తో పిల్ల జెల్లా సుఖ సంతోషాలతో ఉండాలిని అమ్మ వారిని కోరుకున్నాను అన్నాడు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దయాళ చంద్రకళ శంకర్,చెట్టే గంగాధర్,ఏనుగుల లావణ్య రాజు,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,కూతురు, శేఖర్,కురుమ సంఘం నాయకులు పుల్ల మల్లయ్య గట్టు రాజు గంగమల్లయ్య చెట్టే భార్గవ్ కోరే గంగాధర్ కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన, మహిళల మరియు పిల్లల భద్రత అందరి బాధ్యత : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 29.**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల, బాలల భద్రత పై అవగాహన కార్యక్రమలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ మరియు ఈగిల్ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "చైల్డ్ సేఫ్టీ ఒ సే నో టు డ్రగ్స్" కార్యక్రమాన్ని వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 5వ అంశమైన పిల్లల భద్రత మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో పోలీసు సిబ్బంది ప్రత్యక్షంగా వెళ్లి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితమే కాకుండా కుటుంబం మరియు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగంపై ఇప్పటికే పోలీస్ శాఖ కఠిన నిఘా ఉంచిందని, గతంలో గంజాయి కేసుల్లో ఉన్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. డ్రగ్స్ వినియోగించే వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా వారిని సరికొత్త మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 29**



: టీ డబ్ల్యూ జే ఎఫ్ వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో టి డబ్ల్యూ జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన బొప్ప బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన గొల్లపల్లి వేణు, ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, కోశాధికారి సాహిద్ పాషా , సహాయ కార్యదర్శి మోటం సంజీవ్ చిత్రం ప్రసాద్ లను యూత్ కాంగ్రెస్ బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు లను తెలిపారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ. వేములవాడ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ బృందం పాత్రికేయుల సంక్షేమంతో పాటు, పట్టణ అభివృద్ధికి తమ కలం ద్వారా సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ మీడియాకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, అర్బన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి, పట్టణ ముస్లిం కమిటీ సెక్రటరీ సాహెద్ పాషా, శ్రీనివాస్, మ్యాదరీ సన్నీ, తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జగిత్యాల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా జ్యోతి లక్ష్మణ్ ఎన్నిక

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 29**



జగిత్యాల జిల్లా లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ మాజీ చైర్మన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎన్నిక కావడం సందర్భంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సమాజ సేవలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం క్లబ్ కార్యకలాపాలకు కొత్త దిశను తీసుకువస్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించగల సామర్థ్యం ఆమెకు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రతినిధులు, నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలు చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్,ఏప్రిల్ 29(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని అంగడి బజార్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు బొజ్జు పటేల్.పట్టణంలో ప్రతి బుధవారం ఆదివారం జరిగే వారసంతలో ప్రజలు వేసవిలో ఇబ్బంది పడుతున్నారని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు అభినందనలు తెలుపుతూ,ప్రజలు ఇట్టి చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు,మాజీ మున్సిపల్ చైర్మన్,11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం,7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్,నాయకులు గొర్రె గంగాధర్,జమాల్, అమానుల్లా ఖాన్, జంగిలి శంకర్, చరణ్ పాల్గొన్నారు.



## అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ సందర్శన

- అనంతగిరి పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ , ఎస్పీ మహేష్ బిగితే పూజలు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 29**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ లో అన్నపూర్ణ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ , ఎస్పీ మహేష్ బి గితే బుధవారం సందర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యం, నీటి నిల్వ, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు అనంతగిరి పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్, ఎస్పీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సెల్వూరి సత్తయ్యచార్యులు స్వాగతం పలికారు. ఆలయ చరిత్ర, ప్రాముఖ్యత, వివరాలను ఆలయ అధికారులను జిల్లా కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ అరుకాల నవీన్,ఉప సర్పంచ్ ,సంబంధిత అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాలుగోన్నారు




## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన ప్యారడైజ్ విద్యార్థులు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 29**

ఎస్ఎస్‌సీ 2026 ఫలితాల్లో కరీంనగర్ రేకుర్తి ప్యారడైజ్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్యానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. పాతిమారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభ పాఠశాల స్థాయిని మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ ఇలాగే ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. వి. సాయిప్రేమ్ 591 మార్కులతో అత్యధిక మార్కులు సాధించగా, పి. అమోఘ్న 586, వి. అక్షిత 584, బి. సాహితి 584, బి. సుధీష 579, బి. లక్ష్మీ ప్రసన్న 578, ఎన్. స్మార్తి రెడ్డి 574, బి. నక్షత్ర 574, సాయిన్య 573, బి. జిస్మిత 570, ఎస్. త్రిదేవి 570 మార్కులు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ పాతిమా రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ పి. పాతిమా రెడ్డి, ప్రిన్సిపల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపల్ ఎ. మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

## పాత ఖాతాల్ని యాక్టివేట్ చేసేందుకు

నిరుపయోగంగా మారిన ఈపీఎఫ్‌వో పాత ఖాతాల్ని యాక్టివేట్ చేసేందుకు, యూఏఎన్ నంబర్‌తో అనుసంధానం చేయడానికి ఈపీఎఫ్‌వో నుంచి సరికొత్త పోర్టల్ 'ఈ-ప్రాప్తి' అందుబాటులోకి రాబోతున్నది. ఈ డిజిటల్ వేదిక ద్వారా ఖాతాదార్లు తమ పాత ఖాతాల గుర్తింపు, క్లెయిమ్ ట్రాకింగ్, యూఏఎన్‌తో అనుసంధానం సహా వివిధ రకాల సేవలను సులభంగా పొందేందుకు ఆస్కారముంటుందని ఈపీఎఫ్‌వో అధికారులు వెల్లడించారు. నిరుపయోగంగా మారిన పాత ఖాతాల్ని యాక్టివేట్ చేయడానికి ఒక ఆధార్ ఆధారిత పోర్టల్‌ను ప్రారంభించడానికి ఈపీఎఫ్‌వో సిద్ధంగా ఉన్నట్టు సంబంధిత వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి.

# సాధారణ సర్వసభ్య సమావేశం ఖానాపూర్ మున్సిపాలిటీలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్,ఏప్రిల్ 29 (ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనికమహేందర్ అధ్యక్షతన బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు బొజ్జు పటేల్ ని ఘనంగా సన్మానించిన మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు.ఈ సందర్భంగా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ అంకం మౌనికమహేందర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి సమస్య తీర్చడానికి బోరు మోటర్లు ఏర్పాటు, మరమ్మత్తులు గురించి పట్టణంలో మందలుగా పెరిగిపోయిన కోతులను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టి వేరేచోటకు తరలించి పట్టణంలో కోతుల సమస్య లేకుండా చూడాలని,మున్సిపాలిటీ కార్యాలయానికి సంబంధించిన పలు అంశాల పైన సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్,డిసిసి ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ చిన్నం సత్యం,కౌన్సిలర్ లు గొర్రె తిరుమల గంగాధర్,తాళ్లపల్లి రాజగంగన్న,సాజియా బేగం జమాల్,గుమ్ముల ఆనంద్ కుమార్,మేష పోసాని,నిమ్మల రమేష్,బొప్పరపు సత్యవతి,బండి పెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్,తొడసం ఇందిరా,ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంథని అభివృద్ధికే రోడ్డు నిర్మాణం సెగ్గం రాజేష్

**మంథని, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణాన్ని వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ తెలిపారు. బుధవారం మంథని గోదావరి నది ఒడ్డున నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణతో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా పట్టణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతులను నష్టపరిచిందని, తక్కువ పరిహారం ఇచ్చి అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేయించి రైతుల కడుపు కొట్టిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇస్తున్న రైతులకు మార్కెట్ విలువ కంటే ఎనిమిది నుంచి పది రెట్లు అధిక పరిహారం చెల్లిస్తోందన్నారు. గోదావరి నదిపై నిర్మిస్తున్న వంతెన, కొత్త రోడ్డు పూర్తయితే మంథని వ్యాపారపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం వల్ల కొందరికి లాభం, మరికొందరికి నష్టం జరుగుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమని అన్నారు. అభివృద్ధి మొత్తం పట్టణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జరుగుతోందని, ప్రభుత్వం ప్రజల కోసం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు చేసే మంచి సూచనలను ప్రభుత్వం స్వాగతిస్తుందని, కానీ నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. మంథని అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి అడ్డంకులు వచ్చినా ప్రగతి ఆగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, బెజ్జంకి డిగంబర్, పేరవేని లింగయ్య యాదవ్, పాపారావు, ఐలీ శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, మంథని రాకేష్, పెంటరీ రాజు, కాశిపేట బాపు, ఊదరి ఓదెలు, ఉట్ల అనిల్ రెడ్డి, దొనగోర్ల శ్రీనివాస్, గోవిందుల రమేష్, ఇందారపు అనిల్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా బృందం అవగాహన సదస్సు

### మంథని, సుల్తానాబాద్ మండల కార్యాలయాల్లో కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు):**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (90 రోజుల కార్యాచరణ)లో భాగంగా భరోసా బృందం ఆధ్వర్యంలో మంథని, సుల్తానాబాద్ మండల అభివృద్ధి కార్యాలయాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. సదస్సులో మహిళలు, బాలికలను మోసగించే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాగ్రత్తగా వ్యవహరిస్తే అనేక నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. లింగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాలని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న దాడులపై ప్రజలకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ మోసాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని వివరించారు. తెలియని నంబర్ల నుంచి మహిళలకు ఇబ్బందులు కలిగించినా, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, పని ప్రదేశాల్లో వేధింపులు చేసినా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. భరోసా కేంద్రం ద్వారా మహిళలు, పిల్లలకు అందిస్తున్న సేవలు, రక్షణ చర్యలు, పోక్సో చట్టంపై వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా ఇన్‌చార్జి ఉప నిరీక్షకురాలు ఎం. లావణ్య, సమన్వయకర్త-కౌన్సిలర్ కె. ఆశ్రిత, సహాయక సిబ్బంది ఎం.డి. ఆస్మా, స్వాతి, ఏఎన్ఎం వి. భారతి తదితరులు పాల్గొన్నారు.




## కరీంనగర్‌లో ఎస్సెస్సీ ఫలితాల్లో 98.57 శాతం ఉత్తీర్ణత తో 8వ స్థానం.

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 29**

కరీంనగర్ జిల్లా ఈ ఏడాది పదో తరగతి (ఎస్సెస్సీ) ఫలితాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచింది. జిల్లాలో మొత్తం 98.57 శాతం ఉత్తీర్ణత నమోదు కావడంతో రాష్ట్ర స్థాయిలో కరీంనగర్ 8వ స్థానాన్ని నమోదు చేసుకుంది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లా ఖ్యాతిని మరింత పెంచారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 6,851 మంది బాలురలో 6,734 మంది ఉత్తీర్ణత సాధించగా, 122 మంది అనుత్తీర్ణులయ్యారు. బాలికల విభాగంలో 6,281 మంది పరీక్షలకు హాజరై 6,215 మంది ఉత్తీర్ణత సాధించగా, 66 మంది మాత్రమే అనుత్తీర్ణులయ్యారు. మొత్తంగా జిల్లాలో 13,137 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 12,949 మంది ఉత్తీర్ణత సాధించారు. కేవలం 188 మంది మాత్రమే అనుత్తీర్ణులుగా నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాల కృషి కీలకమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇక రీకౌంటింగ్ కోసం రూ.500, రీ వెరిఫికేషన్ కోసం రూ.1000 చొప్పున ఫీజు నిర్ణయించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. విద్యార్థులు మే 15 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని, ఆలస్యంగా సమర్పించే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అలాగే రూ.50 అపరాధ రుసుముతో మే 14 వరకు ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. విద్యార్థుల మార్కుల పరిశీలన, ఫలితాల ధృవీకరణ, రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ తదితర సేవల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా సంబంధిత అధికారులను సంప్రదించి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో మంచి ఫలితాలు నమోదు కావడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా చిన్నారుల చెవులుకుట్టు వేడుకలు

### ఆశీర్వదించిన డాక్టర్ దుర్గం నగేష్ దంపతులు



**గోదావరిఖని, ఏప్రిల్ 29 ( ప్రజా తీర్పు):**

స్థానిక ఎన్టీపీసీ పరిధిలోని సాలెపల్లె గ్రామానికి చెందిన పూజ--సదానందం దంపతుల కుమార్తెలు సమీక్ష, మనుల చెవులకుట్టు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్, ఆయన సతీమణి ప్రమీల హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. డాక్టర్ నగేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులని అన్నారు.మంచి విద్యాభ్యాసంతో తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆశీర్వదించారు.వేడుకలకు బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన నూతన కార్యవర్గం

**(కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) ఏప్రిల్ 29:**



వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలపై బుధవారం న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్ ఆధ్వర్యంలో కార్యవర్గం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి గౌరవ తుకారాంజి గారిని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యవర్గం వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను న్యాయమూర్తి గారికి విన్నవించడం జరిగింది. దానికి న్యాయమూర్తి గారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మణ్ గారిని, ఈవి వేణుగోపాల్ గారిని, శ్రీనివాస్ రావు, టీఎస్ఎల్ఎస్ఏ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి గారిని, బార్ కౌన్సిల్ మెంబర్స్ పొన్నం అశోక్ గౌడ్, రఘునాథ్, భానుచంద్రిక, కిరణ్ కుమార్ జి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రటరీ కనికరపు శ్రీనివాస్,కోశాధికారి జెట్టి శేఖర్, సీనియర్ ఈసీ సభ్యులు కటకం జనార్ధన్ జూనియర్స్ సభ్యులు ఉల్లెందుల అనిల్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల విజయదుందుభి

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 29




విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలను రూపొందిస్తూ వారిని సంచలనాత్మక విజయాలను నమోదు చేసే విధంగా ప్రోత్సాహం అందిస్తూ వారి కలలను సహకారం చేస్తున్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విలేకరుల సమావేశానికి, అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రకటించినటువంటి ఎస్ ఎస్ సి ఫలితాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పై చెయి సాధించడమే కాకుండా అద్భుతమైన ఫలితాలను సాధించడం అల్ఫోర్స్ విద్యా విధానానికి ఒక గొప్ప ప్రతికాని వారు గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తూ తరగతి గదిలో బోధించినటువంటి విషయాలు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ అద్భుతమైనటువంటి ఫలితాలు వైపు పయనించాలని వారు సూచించారు. అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఆర్.సాత్విక్ 589 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడని, ఓ. ఆద్య, టి.రాజు, బి.అక్షిత్ రెడ్డి, 588 మార్కులు సాధించారని, 1274 మంది విద్యార్థులకు 1026 విద్యార్థులు 500 మార్కులు పైన సాధించడం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. 48 మంది విద్యార్థులు 580 మార్కులు పైగా సాధించారని, 334 మంది విద్యార్థులు 560 మార్కులు పైగా సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. అద్భుతమైన విజయాల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అనునిత్యం వారి పిల్లలకు ప్రోత్సాహం అందిస్తూ లక్ష్యాల వైపు పయనించే విధంగా ప్రోత్సహిస్తున్నటువంటి తల్లిదండ్రులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గంగాపురిలో విషాదం.. తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

మంథని, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు)

మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జక్కుల దేవయ్య అనే గీత కార్మికుడు బుధవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దేవయ్య కులవృత్తిగా గీత పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడికి భార్య రాజేశ్వరి, కూతురు శైలజ ఉన్నారు. కుటుంబానికి ఆయనే ఆధారంగా ఉండటంతో ఆయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో గంగాపురి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిరుపేద గీత కార్మికుడైన దేవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని గౌడ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పదో తరగతి ఫలితాల్లో పెద్దపల్లి విద్యార్థుల ప్రతిభ

జిల్లాకు 97.70 శాతం ఉత్తీర్ణత.. రాష్ట్రంలో 16వ స్థానం

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు)



2026 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లాకు 97.70 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు.మార్చి 14 నుంచి ఏప్రిల్ 15 వరకు నిర్వహించిన పరీక్షలకు జిల్లాలోని 41 కేంద్రాల్లో మొత్తం 7,488 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 3,674 మంది బాలురు, 3,814 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలు రాసిన వారిలో 7,316 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో 3,566 మంది బాలురు, 3,750 మంది బాలికలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ ఫలితాలతో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో 16వ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు.పదో తరగతి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, విషయ బోధన ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ సిబ్బందికి జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు తెలిపారు.



## మే 6న పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా

- పాల్గొననున్న100 ప్రముఖ కంపెనీలు.. యువతకు ఉపాధి అవకాశాలు


పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు)

జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మే 6న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగంపల్లి ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ఉన్న వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా జరగనున్నదని, ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వెల్లడించారు.డీఈఈటీ, టాస్క్ సమన్వయంతో సుమారు 100 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుని డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జాబ్ మేళా సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. పూర్వ విద్యార్థుల వివరాలు సేకరించి నిరుద్యోగులకు సమాచారం చేరేలా చూడాలని తెలిపారు.టాస్క్‌లో నమోదు చేసుకున్న యువతకు కూడా సమాచారం పంపాలని ఆదేశించారు. జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ సమన్వయంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ జిల్లా ఉపాధి అధికారితో సమన్వయం చేసుకుని తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డీఆర్‌డీఓ కాళిందిని, జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలోటాపర్ గా నిలిచిన ఇల్లందు పట్టణంకు చెందిన విధ్యార్ధి కాలూరు విపుల్

అభినందలుతెలిపినఎమ్మెల్యేకోరం కనకయ్య

(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజా తీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 29



ఇల్లందు :అత్యధిక మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు, పాఠశాల అధ్యాపకులకు,విపుల్ కు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు నియోజకవర్గం వ్యాప్తంగా పది ఫలితాలలో పాస్ అయిన విధ్యార్ధులకు అభినందనలతో పాటు,పేల్ అయిన విధ్యార్ధులు కృంగిపోకుండా ఓటమిని రేపటి గెలుపుకు సోపానాలుగా మరల్చుకోవాలని విధ్యార్ధులకు ఎమ్మెల్యే అన్నారు ఇల్లందు పట్టణం ఆమ్ బజార్ కు చెందిన కాలూరు నవీన్ కుమారుడు వెలువడిన పదోవ తరగతి ఫలితాల్లో భాగంగా మాంటిసోరి స్కూల్ లో చదువుతున్న విపుల్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించడం పట్ల ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హర్షం వ్యక్తం చేశారుఇల్లందు పట్టణ ఖ్యాతిని నలుమూలల ఇనుమడింపజేసిన విద్యార్థి విపుల్ కు వారి కుటుంబ సభ్యులకు వారి అధ్యాపక బృందానికి శుభాభినందనలుతెలియజేశారుఅదేవిధంగా ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా 10వ తరగతి ఫలితాల్లో పాసైనవిద్యార్థులకు వారితల్లిదండ్రులకు వారి అధ్యాపక బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ పది ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఈరోజు ఓటమిని రేపు గెలుపుకు సోఫానాలుగా మరల్చుకోవాలని ఓటమికి కుంగిపోకుండా గట్టిసంకల్పంతోఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని తెలిపారుఅభినందనలు తెలిపిన వారు ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు మున్సిపాలిటి చైర్మెన్,వైస్ చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియెల్ పెండేల రాజు ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రామహేష్ ఇల్లందు మున్సిపాలిటి మాజీ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు మడుగు సాంబమూర్తి పట్టణ అధ్యక్షులు పులి సైదులు. సర్పంచ్ ల సంఘము అధ్యక్షరాలు పాయం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంద జెడ్పీహెచ్ఎస్‌కు 100శాతం ఉత్తీర్ణత వైష్ణవి టాపర్

మంథని, ఏప్రిల్ 29 (ప్రజాతీర్పు)



మంథని మండలం ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్పీహెచ్ఎస్ 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ఫలితాన్ని నమోదు చేసింది. ఈ సంవత్సరం పరీక్షలకు మొత్తం 5 మంది విద్యార్థులు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఒక అబ్బాయి, నలుగురు అమ్మాయిలు ఉన్నారు. ఈ ఫలితాల్లో మిట్ట వైష్ణవి 546 మార్కులు సాధించి పాఠశాలలో టాపర్‌గా నిలిచి గ్రామానికి గౌరవం తీసుకువచ్చింది. అదే విధంగా ఇద్దరు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. మిగిలిన విద్యార్థులు కూడా ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రతిష్ఠను నిలబెట్టారు. వైష్ణవి విజయంపై ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేయగా, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఈ ఫలితాలు ఆనంద వాతావరణాన్ని నెలకొల్పాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

## పుస్తె మెట్టెలు బహుకరణ- సర్పంచ్ దేశపాగ నరసింహ

(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.29



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో సర్పంచ్ దేశపాగ నరసింహం మాట్లాడుతూ.. గ్రామంలో ఆడపడుచులు మరియు పురుషులు ఎవరైనా సరే శుభకార్యానికి నేను సైతం అంటూ ముందుకు వచ్చి ప్రతి ఒక్కరికి పుస్తె మెట్టెలు బహుకరిస్తున్న సర్పంచ్.. గ్రామ ప్రజలు పెద్దలు గ్రామ సర్పంచిని అభినందించారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుటుంబ సభ్యుల సమక్షంలో పుస్తెమెట్టలు అందజేయడం జరిగిందని సర్పంచ్ తెలియజేయడం జరిగింది





## పదవ తరగతి ఫలితాల్లో 'అక్షర' పాఠశాల ప్రభంజనం!

- 100శాతం ఫలితాలతో మండల టాపర్ గా అక్షర విద్యార్థిని హర్షిని..
- మండలంలో మేటి.. ఫలితాల్లో 'అక్షర'కు సాటి ఎవ్వరూ లేరు!

బీర్ పూర్, ఏప్రిల్ 29 (ప్రజా తీర్పు)

"ఫలితం ఏదైనా.. విజయం మాత్రం అక్షర పాఠశాలదే! ప్రతి ఏటా చరిత్రను తిరగరాయడం ఈ పాఠశాలకు అలవాటుగా మారింది. తాజాగా విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అక్షర విద్యార్థులు మరోసారి సత్తా చాటి, మండల స్థాయిలోనే 100శాతం ఫలితాలు సాధించడం తో పాటుఅగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు."బుధవారం రోజు విడుదలైన ఫలితాల లో మండల స్థాయిలు అఖండ విజయాన్ని నమోదు చేస్తూ విద్యార్థులు సత్తా చాటారు. అక్షర పాఠశాలకు చెందిన విద్యార్థిని హర్షిని 600 మార్కుల గాను 578 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచింది. మండలంలో మేటి.. పదవ తరగతి ఫలితాల్లో 'అక్షర'కు సాటి ఎవ్వరూ లేరు! అనే విధంగా అక్షర ఫలితాలు ఉన్నాయి.మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన హర్షినిని, ఆమె తల్లిదండ్రులను మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ) నాగభూషణం, పాఠశాల కరస్పాండెంట్ మారుతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి ఏటా జిల్లా స్థాయి మండల స్థాయి ఫలితాల్లో అక్షర పాఠశాల తన ఆధిపత్యాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో పాటించే క్రమశిక్షణ, ఉపాధ్యాయుల నిరంతర కృషితోనే ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని కొనియాడారు.పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ, తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కు నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ విజయం కేవలం పాఠశాలది మాత్రమే కాదని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం వల్లనే సాధ్యమైందని ఆయన తెలిపారు. టాపర్‌గా నిలిచిన హర్షినిని, ఇతర విద్యార్థులను ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# లీటర్ ఇథనాల్ ఉత్పత్తికి 10,000 లీటర్ల నీరు!




స్వచ్ఛమైన ఇంధన పరిష్కారంగా ప్రచారం చేస్తున్నప్పటికీ పెట్రోల్‌లో ఇథనాల్ కలపాలన్న భారత ప్రభుత్వ ప్రయత్నం దేశంలో నీటి సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నది. దేశంలో పండించే దాదాపు అన్ని ఇతర పంటల కంటే ఎక్కువ నీటిని వినియోగించే మక్కజొన్న, చెరకు, దేశానికి అత్యంత ఇష్టమైన వరి వంటి పంటలే ఈ సమస్యకు మూలకారణం. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపడం భారతదేశపు నీటి సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. ఎందుకంటే దీనికి అవసరమైన ముడి పదార్థాలైన చెరకు, ఇటీవల కాలంలో పెరుగుతున్న మక్కజొన్న పండించడానికి, శుద్ధి చేయడానికి అత్యధికంగా నీరు అవసరం అవుతుంది అని ఐపీసీసీ రచయిత్రి అంజల్ ప్రకాశ్ అన్నారు.

### బియ్యం పాత్ర ఏంటి?

దిగుమతి చేసుకునే ముడి చమురుపై దేశం ఆధారపడడాన్ని తగ్గించడానికి పెట్రోల్‌లో ఇథనాల్ అనే మొక్కల ఆధారిత ఆల్కహాల్‌ను కలపడాన్ని ఇథనాల్ బ్లెండింగ్ అంటారు. ఈ కార్యక్రమాన్ని ఉధృతంగా భారత్ విస్తరిస్తుండగా దీనికి బియ్యం ఒక కీలక ముడిసరుకుగా మారింది. 2024–25లో ప్రభుత్వం ఇథనాల్ ఉత్పత్తి కోసం 52 లక్షల టన్నుల బియ్యాన్ని కేటాయించగా ఇప్పుడు 2025–26లో 90 లక్షల టన్నులను లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన ధాన్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పేదలకు పంపిణీ చేసే నూకల వాటాను 25 శాతం నుంచి 10 శాతానికి తగ్గించి ఆదా అయిన మొత్తాన్ని ఇథనాల్ బ్లెండింగ్ సులభతరం చేయడానికి ఉపయోగపడేలా నేరుగా డిస్టిలరీలకు మళ్లించాలని నిర్ణయించింది.

### భూగర్భజలాలపై ప్రభావం

ఢిల్లీలో 2024లో జరిగిన ఒక ప్రపంచ సదస్సులో ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా ఈ డాటాను పంచుకున్నారు. బియ్యం నుంచి ఒక లీటరు ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి సాగు సమయంలో నీటిపారుదల కోసం ఉపయోగించే నీటితో సహా సుమారు 10,790 లీటర్ల నీరు అవసరం అవుతుందని ఆయన చెప్పారు. పోల్చి చూస్తే ఒక లీటరు ఇథనాల్‌కు మక్కకు సుమారు 4,670 లీటర్లు, చెరకుకు దాదాపు 3,630 లీటర్లు అవసరం. దీన్ని మరోలా చెప్పుకుంటే ఒక కిలో బియ్యం పండించడానికి సుమారు 3,000 లీటర్ల నీరు అవసరం కాగా ఒక టన్ను బియ్యం నుంచి కేవలం 470 లీటర్ల ఇథనాల్ మాత్రమే లభిస్తుంది. దీనివల్ల బియ్యం ఇంధన వనరులలో కెల్లా అత్యంత ఎక్కువ నీటిని వినియోగించే వాటిలో మొదటిగా నిలుస్తుంది.

# మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం

**(వైయాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.29**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. మొత్తం 108 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 93 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలలో కొర్ర అక్ష 549 మార్కులతో ప్రథమ స్థానాన్ని సాధించి టాపర్‌గా నిలిచింది. అలాగే ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. భాషమోని శివాని 532, చెన్నం ఈనోశ్ 525, వడ్య యశోద 507, ఇస్లావత్ గాయత్రి 507, పాలోజీ బిందు శ్రీ 507, కుమ్మరి దీక్షిత 506 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ గోపి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.




# శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ లో ఎస్ ఎస్ సి విద్యార్థుల సంబరాలు

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.29**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీ విద్యా వికాస్ హై స్కూల్. ఎస్ఎస్సి విద్యార్థుల ప్రభంజనం స్కూల్ ఆవరణలో సంబరాలు విద్యార్థిని విద్యార్థులకు మంచి మార్కులు రావడంతో.. స్కూల్ యజమాన్యం టపాకాయలు పేల్చి పాసైన విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ పెద్దపులి నాగారం.




# తుమ్మలూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

## ఎస్ఎస్సీ 2026 ఫలితాల్లో మెరుపు

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్. 29**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం..ఆకంపల్లి పల్లవి -- 550 మార్కులతో స్కూల్ టాపర్‌గా ప్రథమ స్థానం సాధించింది.

జెనిగే శివాని -- 523 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. బి. వరలక్ష్మి -- 501 మార్కులతో తృతీయ స్థానం సాధించింది. ఈ ముగ్గురు విద్యార్థినులు తమ కష్టపడి చదివిన ఫలితంగా అద్భుత విజయాలు సాధించి, మన పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. వారికి హృదయపూర్వక అభినందనలు వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాము

# పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల హవా...

**హుస్నాబాద్, చిగురుమామిడి , ఏప్రిల్29 (ప్రజా తీర్పు)**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. చిగురుమామిడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి మొత్తం 295 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు రాయగా 292 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.చిగురుమామిడి మండలం పది వార్షిక పరీక్షల్లో 99% శాతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి సిహెచ్ జయప్రద తెలిపారు.మండలంలోని ఇందుర్తి,రేకొండ, చిగురుమామిడి బొమ్మనపల్లి, నవాబుపేట, ముల్కనూర్, ముదిమాణిక్యం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 95%,రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.అంతే కాకుండా చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 100%, అలాగే ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.మోడల్ స్కూల్ కు చెందిన అశ్వంత్ రెడ్డి 600 మార్కులకు గాను 562 మార్కులు,ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మెహబి 543 మార్కులు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచమంతా అల్లకల్లోలమైనా.. బలంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ! కారణం అదే!




కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం, పశ్చిమ ఆసియా సంఘర్షణ భారత ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ సంకేతాలిస్తోంది. చమురు, ఎరువుల సరఫరాకు ఆటంకాలు, ఎల్ నినో ప్రభావంతో ద్రవ్యోల్బణం పెరగొచ్చు. అయితే, దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులు, పటిష్ట బ్యాంకింగ్ వ్యవస్థ రక్షణగా నిలుస్తున్నాయి. పశ్చిమ ఆసియా సంఘర్షణ ప్రభావంపై మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ విడుదల చేసిన తాజా నివేదిక భారత ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ సంకేతాలను ఇస్తోంది. ఒకవైపు సరఫరా వైపు షాక్‌లు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతుండగా, మరోవైపు దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థకు బలమైన రక్షణగా నిలుస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ప్రధానంగా వెస్ట్ ఏసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు చమురు, ఎరువుల సరఫరాను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. దీని వల్ల ద్రవ్యోల్బణం, వాణిజ్య లోటు, కరెంట్ అకౌంట్ లోటు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పెట్రోలియం దిగుమతులపై అధికంగా ఆధారపడే భారతదేశానికి ఇది ఒక కీలక సవాలు. ఇక వాతావరణ పరిస్థితులు కూడా మరో ప్రమాదంగా కనిపిస్తున్నాయి. జుశ్రీ చీఅశీ ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉందని అంచనా. తక్కువ వర్షపాతం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీసి, ఆహార ద్రవ్యోల్బణాన్ని పెంచవచ్చు. అయితే ఈ ప్రతికూలతల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని నివేదిక చెబుతోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 7--7.4 శాతం వృద్ధి అంచనా వేయబడగా, 2025-26లో ఇది 7.6 శాతంగా ఉండొచ్చని అంచనా. బ్యాంకింగ్ వ్యవస్థలో మూలధన సమృద్ధి, మంచి ఆస్తి నాణ్యత, సరిపడ ద్రవ్యత వంటి అంశాలు ఆర్థిక స్థిరత్వాన్ని నిలబెట్టే కీలక బలాలు. ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఎరువుల ఉత్పత్తికి గ్యాస్ సరఫరా పెంపు, కస్టమ్స్ సుంకాల మినహాయింపు, ఖరీఫ్ సీజన్‌కు సబ్సిడీల పెంపు వంటి నిర్ణయాలు వ్యయ ఒత్తిళ్లను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే =దీ× ద్రవ్యతను సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. ఇంకా ఒక సానుకూల అంశం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఖీుూలు). ఇవి భారత ఎగుమతులను పెంచి, గ్లోబల్ సప్లై చైన్‌లో దేశ స్థానం బలోపేతం చేయగలవు. ప్రపంచ అస్థిరతను ఒక అవకాశంగా మార్చుకునే సామర్థ్యం భారత్‌కు ఉందని నివేదిక పేర్కొంది.




# దేశ ప్రజలకు బిగ్ న్యూస్.. మే 1 నుంచి మారనున్న రూల్స్.. కొత్తగా అమల్లోకి వచ్చేవి ఇవే..

ప్రతీ నెలా ఒకటో తేదీ వస్తుందంటేనే అనేక మార్పులు అమల్లోకి వస్తుంటాయి. అందులో భాగంగా మే 1 నుంచి అనేక మార్పులు రాబోతున్నాయి. వీటి గురించి దేశ ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి. లేకపోతే అవాంతరాలు ఎదురయ్యే అవకాశముంది. మే 1 నుంచి జరగనున్న మార్పులు ఏంటంటే..మే 1వ తేదీ వచ్చేస్తోంది. ప్రతీ నెలా ఒకటో తేదీ వస్తుందంటేనే అనేక మార్పులు అమల్లోకి వస్తుంటాయి. ప్రజలను ఆర్థికంగా ప్రభావితం చేసే మార్పులు జరుగుతాయి. వీటి గురించి ముందే అవగాహన కలిగి ఉండాల్సిన అవసరముంది. మే 1 నుంచి ప్రజలను ప్రభావితం చేసే మార్పులు రాబోతున్నాయి. ఎల్పీజీ గ్యాస్ నుంచి బ్యాంకింగ్ వరకు అనేక కొత్త రూల్స్ రాబోతున్నాయి. మీ నెలవారీ బడ్జెట్‌పై ప్రభావం చూపే వీటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు

ప్రతీ నెలా 1వ తేదీన గ్యాస్ ధరలు మారుతూ ఉంటాయి. కంపెనీలు గ్యాస్ ధరలను సవరిస్తూ ఉంటాయి. ప్రస్తుతం దేశంలో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఉండటం, ఇరాన్ హార్ముజ్ జలసంధి తెరవడంపై ప్రకటన చేయకపోవడంతో అనిశ్చితి నెలకొంది. దీంతో గ్యాస్ రవాణాకు ఆటంకం కలుగుతుడటంతో గత రెండు నెలలుగా గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో మే 1 నుంచి కూడా గ్యాస్ ధరలు పెరిగే అవకాశముందని తెలుస్తోంది. ఇక అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు కూడా పెరిగాయి. దీంతో వచ్చే నెలలో గ్యాస్ ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే వరుసగా మూడు నెలలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగినట్లు అవుతుంది. ఇక మే 1నుంచి గ్యాస్ సిలిండర్ బుకింగ్‌కు 25 రోజుల గ్రేస్ పీరియడ్ విధించనున్నట్లు తెలుస్తోంది.

### అకౌంట్ నుంచి ఆటో డెబిట్

ఇక ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన వార్షిక ప్రీమియం మే నెలలో అకౌంట్ నుంచి ఆటో డెబిట్ కానుంది. దీంతో ఖాతాదారులు తమ అకౌంట్లో సరిపడ నిల్వలు ఉంచుకోవాలి. లేకపోతే పథకం నుంచి మిమ్మల్ని తొలగించే అవకాశముంది.

### ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్

మే 1 నుంచి కొత్త ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్ రానున్నాయి. ఆన్ లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు కానుంది. గేమ్‌ల సర్టిఫికేషన్ చెల్లుబాటు అయ్యే కాలాన్ని 5 నుంచి 10 ఏళ్లకు పెంచారు. ఆన్ లైన్ గేమింగ్ రెగ్యులేషన్ యాక్ట్-2025 ప్రకారం ఇకపై గేమింగ్ ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది.

### కేవైసీ గడువు పూర్తి

బ్యాంక్ అకౌంట్లు ఉన్నవారు కేవైసీ అప్డేట్ చేసుకునేందుకు మే 1వరకు గడువు ఉంది. లేకపోతే బ్యాంక్ లావాదేవీలు, అకౌంట్ నిర్వహించడంలో ఇబ్బందులు పడే అవకాశముంది. మొబైల్, నెట్ బ్యాంకింగ్ వంటి సేవలు నిలిచిపోయే అవకాశముంది. అలాగే ట్రైన్ టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్ మే 1 నుంచి రానున్నాయి. ట్రైన్ బయల్దేరడానికి 8 గంటల ముందు క్యాన్సిల్ చేసుకోవాలి. ఆ తర్వాత క్యాన్సిల్ చేసుకుంటే రీఫండ్ రాదు.




# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి అదిరిపోయే గుడ్ న్యూస్.. త్వరలోనే అకౌంట్లోకి డబ్బులు.. ప్రతీఒక్కరికీ..

ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు శుభవార్త. త్వరలోనే అకౌంట్లో డబ్బులు జమ కానున్నాయి. వడ్డీని కేంద్ర ప్రభుత్వం త్వరలోనే అందించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల వడ్డీ రేటును 8.25 శాతంగా నిర్ణయించింది. కేంద్ర ఆర్థికశాఖ నుంచి ఆమోదం వచ్చాక వడ్డీని క్రెడిట్ చేయనుంది. దీంతో వీటి కోసం ఖాతాదారులు ఎదురుచూస్తున్నారు. ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం త్వరలో భారీ గుడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్‌పై కేంద్రం వార్షిక వడ్డీని అందిస్తున్న విషయం తెలిసిందే. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇటీవల వడ్డీ రేటును నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న వడ్డీ రేటు 8.25 శాతాన్ని కొనసాగించింది. కార్మికశాఖ వడ్డీ రేటును ఆమోదించి కేంద్ర ఆర్థికశాఖకు పంపింది. ఆర్థికశాఖ త్వరలో ఆమోదించనుందని తెలుస్తోంది. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆమోదం తర్వాత పీఎఫ్ ఖాతాదారుల అకౌంట్లో వడ్డీ జమ కానుంది. పీఎఫ్ అకౌంట్లో ఈ వడ్డీ త్వరలో జమ చేయనుందని తెలుస్తోంది.

### పెన్షన్ పరిమితి పెంపు..

ఇక పీఎఫ్ చందాదారులకు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కనీస పెన్షన్ పరిమితి రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని పెంచాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. పెరుగుతున్న ఖర్చులు, ద్రవ్యోల్బణం, అవసరాలను దృష్టిలో పెట్టుకుని పెన్షన్‌ను పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పలుమార్లు ఆందోళనలు కూడా చేపట్టారు. రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ సరిపోవడం లేదని, రూ.7,500కు పెంచాలని కోరుతున్నారు. ఇటీవల పార్లమెంటరీ కమిటీ కూడా పెన్షన్ పెంపును సూచించింది. దీంతో కేంద్ర ప్రభుత్వ పెంపు దిశగా అడుగులు వేస్తోంది. త్వరలోనే ఈపీఎస్ 95 కింద పెన్షన్ పరిమితి పెంచాలని యోచిస్తోంది. ఇదే జరిగితే ఈపీఎఫ్ ఖాతాదారులకు శుభవార్తగా చెప్పవచ్చు. 58 ఏళ్ల తర్వాత పీఎఫ్ ఖాతాదారులకు నెలనెలా పెన్షన్ అందుతుంది. ఉద్యోగి జీతం ఆధారంగా పెన్షన్ లెక్కిస్తారు. ఉద్యోగి నుంచి కొంత మొత్తం, యజమాని వాటా కింద కొంత మొత్తం కట్ చేసి పెన్షన్ ఖాతాలో వేస్తారు. ప్రస్తుతం కనీస పెన్షన్ పరిమితి రూ.వెయ్యి మాత్రమే ఉంది. ఖర్చులు పెరుగుతున్నా దశాబ్దాలుగా ఇదే కొనసాగుతోంది. దీంతో ఉద్యోగులు పెన్షన్ పరిమితి పెంచాలని సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే మూడు నెలల్లోగా సమాధానం ఇవ్వాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

### ఏటీఎం నుంచి పీఎఫ్ నగదు విత్ డ్రా..

ఇక ఏటీఎం నుంచి పీఎఫ్ విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని త్వరలో కేంద్రం ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ విధానాన్ని ప్రారంభించనున్నారు. మీ పీఎఫ్ ఖాతాతో బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది. ఆ బ్యాంక్ అకౌంట్‌ను ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్‌కు అనుసంధానిస్తారు. త్వరలోనే పీఎఫ్ డెబిట్ కార్డు పేరుతో ప్రత్యేక కార్డును అందిస్తారు. దీని సాయంతో పీఎఫ్ ఖాతాదారులు డబ్బులను విత్ డ్రా చేసుకోవచ్చని తెలుస్తోంది. దీని వల్ల ఎప్పుడు, ఎక్కడైనా పీఎఫ్ నగదు తీసుకోవచ్చు.

# తయారీ రంగం కుదేలు



దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధిరేటు గత నెలలో 5 నెలల కనిష్ఠానికి పతనమైంది. మార్చిలో 4.1 శాతానికే పరిమితమైంది. తయారీ రంగంలో ప్రగతి మందగించడమే ఇందుకు కారణమని మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. ఇక అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నీరసించిన విద్యుత్తు రంగం కూడా ఐఐపీ వృద్ధికున్న అవకాశాలను దెబ్బతీసింది.

### నిరుడు అక్టోబర్ తర్వాత..

గత ఏడాది అక్టోబర్‌లో ఐఐపీ వృద్ధిరేటు 0.5 శాతంగానే ఉన్నది. మళ్లీ ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలోనే తక్కువగా నమోదైంది. అంతకుముందు నెల ఫిబ్రవరిలో 5.1 శాతంగా ఉన్నట్టు జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) లెక్కలు చెప్తున్నాయి. నిజానికి మొదట్లో 5.2 శాతంగా దీన్ని అంచనా వేశారు. ఆ తర్వాత సవరించారు. అయినప్పటికీ నెల రోజుల్లో 1 శాతం వృద్ధి క్షీణించినైట్టెంది. ఇక నిరుడు మార్చిలో ఐఐపీ ప్రగతి 3.9 శాతంగా ఉన్నది. దీన్నిబట్టి చూస్తే ఏడాది కాలంలో స్వల్పంగానే పెరిగినైట్టెంది. ఇదిలావుంటే ఐఐపీలో మెజారిటీ వాటా కలిగిన తయారీ రంగం కార్యకలాపాలు ఈ మార్చిలో 4.3 శాతం వృద్ధిని చూపుతున్నాయి. మొత్తం 23 ఇండస్ట్రీ గ్రూపుల్లో 9 ప్రతికూల వృద్ధిలోనే ఉన్నాయి. అలాగే విద్యుత్తు రంగంలో వృద్ధిరేటు 7.5 శాతం నుంచి 0.8 శాతానికి దిగజారింది. దీంతో తయారీ రంగం కార్యకలాపాలు పెద్దగా పెరుగకపోవడం, విద్యుత్తు రంగం మందగమనం దిశగా నడువడం.. ఐఐపీ వృద్ధిని ప్రధానంగా అడ్డుకున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మైనింగ్ రంగంలో ఉత్పాదకత 1.2 శాతం నుంచి 5.5 శాతానికి ఎగసినా ఫలితం లేకపోయిందని అంటున్నారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తంగా చూసినైట్టెతే ఐఐపీ వృద్ధి స్వల్పంగా పెరిగింది. 4.1 శాతంగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25) ఇది 4 శాతంగా ఉన్నట్టు తాజా గణాంకాలు చెప్తున్నాయి.

### యుద్ధం ప్రభావం..

గల్ఫ్ యుద్ధం.. భారత్‌ను గట్టిగానే ప్రభావితం చేస్తున్నది. దేశీయ ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. అందులో ఎక్కువ భాగం సౌదీ, ఖతార్, కువైట్, యూఏఈ తదితర మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వస్తున్నది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో ఆయా దేశాల్లో ముడి చమురు, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అమెరికాకు అండగా ఉంటున్నాయని ఇరాన్ పొరుగు దేశాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నది. ఇప్పటిదాకా జరిగిన దాడుల్లో ఆయా దేశాల్లోని చమురు ఉత్పాదక కేంద్రాలు తీవ్రంగానే దెబ్బతిన్నాయి.

# 243 సరిపోలె.. ముంబైపై సన్‌రైజర్స్ భారీ విజయం

### హెడ్, క్లాసెన్ మెరుపులు
### రికెల్టన్ శతకం వృథా



సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి దుమ్మురేపింది. సొంతగడ్డలోనే కాదు.. ప్రత్యర్థి జట్లు వారి హోంగ్రౌండ్స్‌లో తమ ఎదుట రికార్డు లక్ష్యాలను నిలిపినా తమకు తిరుగులేదని మళ్లీ నిరూపించింది. ప్రఖ్యాత వాంఖెడే స్టేడియంలో ముంబై నిర్దేశించిన 244 పరుగుల లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. ట్రావిస్ హెడ్ (30 బంతుల్లో 76, 4 ఫోర్లు, 8 సిక్సులు), హెన్రిచ్ క్లాసెన్ (30 బంతుల్లో 65 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సులు), అభిషేక్ శర్మ (24 బంతుల్లో 45, 4 ఫోర్లు, 3 సిక్సులు), సలిల్ అరోరా (10 బంతుల్లో 30 నాటౌట్, 2 ఫోర్లు, సిక్సులు) దంచికొట్టారు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. రియాన్ రికెల్టన్ (55 బంతుల్లో 123 నాటౌట్, 10 ఫోర్లు, 8 సిక్సులు) అజేయ శతకానికి తోడు విల్ జాక్స్ (22 బంతుల్లో 46, 5 ఫోర్లు, 3 సిక్సులు), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్సులు) ధాటిగా ఆడటంతో 20 ఓవర్లకు 243/5 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు ఇది ఆరో విజయం కాగా ముంబైకి ఆరో ఓటమి. ౹శీబతీఅరణవర్అఖ్అశీఅం

### మొదట ట్రావిషేక్.. ఆఖర్లో క్లాసెన్

రికార్డు ఛేదనలో హైదరాబాద్‌కు ఓపెనింగ్ జోడీ 'ట్రావిషేక్' అదిరిపోయే ఆరంభాన్నిస్తే 'కాటేరమ్మ కొడుకు' హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి, సలిల్ అరోరా మెరుపులతో లక్ష్యాన్ని సన్‌రైజర్స్ మరో 8 బంతులుండగానే పూర్తిచేసింది. ఈ సీజన్‌లో ఫామ్‌లేమితో తంటాలు పడుతున్న హెడ్.. బౌల్ట్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లతో టచ్‌లోకి వచ్చాడు. అక్కడ్నుంచి అతడి విధ్వంసం తారాస్థాయికి చేరింది. అవతలి ఎండ్‌లో అభిషేక్ సైతం బాదుడులో హెడ్‌తో పోటీపడటంతో పవర్‌ప్లేలోనే ఎస్ఆర్‌హెచ్ వికెట్లేమీ నష్టపోకుండా 92 రన్స్ చేసింది. 20 బంతుల్లోనే హెడ్ ఈ సీజన్‌లో తొలి హాఫ్ సెంచరీ నమోదుచేశాడు. 8 ఓవర్లకే 126/0గా ఉన్న హైదరాబాద్‌కు 9వ ఓవర్లో ఘజన్‌ఫర్ వరుస షాకులిచ్చి అభిషేక్, ఇషాన్‌ను పెవిలియన్‌కు పంపాడు. తర్వాత హార్దిక్ బౌలింగ్‌లో హెడ్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన క్లాసెన్.. నితీశ్ (21) అండతో ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. అశ్వని ఓవర్లో నాలుగు బౌండరీలు బాదిన అతడు.. ఘజన్‌ఫర్ బౌలింగ్‌లో సిక్స్‌తో ఫిఫ్టీ పూర్తైంది. సన్‌రైజర్స్ గెలుపునకు 4 ఓవర్లలో 32 రన్స్ మాత్రమే అవసరమవగా నితీశ్‌ను బౌల్ట్ ఔట్ చేసినా ఆఖర్లో క్లాసెన్ జతగా అరోరా పని పూర్తిచేశాడు.

### జాక్స్, రికెల్టన్ వీరబాదుడు

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబైకి కొత్త ఓపెనింగ్ జోడీ జాక్స్, రికెల్టన్ ఆ జట్టుకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. పవర్ ప్లేలోనే వికెట్లేమీ నష్టపోకుండా 78 రన్స్ చేసిన ఈ ద్వయం 43 బంతుల్లోనే 93 రన్స్ జోడించింది. బౌలర్లు మారినా వీరి బాదుడులో మార్పు లేకపోవడంతో ముంబై దూకుడుగా ఆడింది. నితీశ్ తన మొదటి ఓవర్లోనే జాక్స్‌ను ఔట్ చేయగా సూర్యకుమార్ (5) సైతం విఫలమయ్యాడు. మరో ఎండ్‌లో 23 బంతుల్లోనే అర్ధశతకం సాధించిన రికెల్టన్ ఆ తర్వాత జోరు పెంచాడు. నమన్ (22), హార్దిక్ అతడికి అండగా నిలిచారు. 44 బంతుల్లో శతకం పూర్తిచేసిన రికెల్టన్ ఆ తర్వాత నెమ్మదించాడు. ఐపీఎల్‌లో అతడికి ఇదే తొలి శతకం. రికెల్టన్ జోరు తగ్గినా మరో ఎండ్‌లో హార్దిక్ మెరుపులు మెరిపించాడు. అయితే అతడు నిష్క్రమించాక ముంబై పరుగుల వేటలో వెనుకబడింది.

**సంక్షిప్త స్కోర్లు**

**ముంబై: 20 ఓవర్లలో 243/5 (రికెల్టన్ 123ని, జాక్స్ 46, హింగె 2/54, మలింగ 1/29);**
**హైదరాబాద్: 18.4 ఓవర్లలో 249/4 (హెడ్ 76, క్లాసెన్ 65ని, ఘజన్‌ఫర్ 2/51, హార్దిక్ 1/39)**



## టీజీ టీ20 లీగ్ లోగో ఆవిష్కరణ

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో వచ్చే జూన్‌లో జరుగబోయే టీజీ టీ20 లీగ్‌కు సంబంధించిన లోగో ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం రాత్రి హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. 8 ఫ్రాంచైజీలతో నిర్వహించనున్న ఈ టోర్నీలో లోగోను మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా రాయుడు మాట్లాడుతూ.. 'మన దగ్గర ఉన్న ఆటగాళ్ల ప్రతిభను సానబెట్టేందుకు ఈ లీగ్ అద్భుతమైన వేదిక అవుతుంది' అని అన్నాడు. రూరల్ క్రికెటర్లను కనెక్ట్ చేసి వారిని జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ లీగ్ ఉపయోగపడుతుందని హెచ్‌సీఏ సెక్రటరీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.




## పోరాడి ఓడిన భారత్

థామస్ కప్‌లో ఇదివరకే క్వార్టర్స్ బెర్తు ఖాయం చేసుకున్న భారత బ్యాడ్మింటన్ జట్టు.. చైనాతో జరిగిన తమ ఆఖరి గ్రూప్ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. ఇరుజట్ల మధ్య ఇక్కడ జరిగిన గ్రూప్-ఏ ఆఖరి పోరులో భారత్.. 2-3తో ఓటమిపాలైంది. సింగిల్స్‌లో లక్ష్యసేన్, డబుల్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం ఓడి చైనాకు 2-0 ఆధిక్యం దక్కినా రెండో సింగ్స్‌లో ఆయుష్ శెట్టి అద్భుత పోరాటంతో భారత్ పుంజుకుంది. ఆయుష్.. 17-21, 21-13, 21-15తో వెంగ్ హోంగ్ యాంగ్‌ను ఓడించి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. కానీ రెండో డబుల్స్‌లో హరిహరన్, అర్జున్ జోడీ ప్రత్యర్థికి తలవచండంతో చైనా తన ఆధిక్యాన్ని 3-1కి పెంచుకుంది. ఆఖరి సింగిల్స్‌లో సీనియర్ షట్లర్ ప్రణయ్.. 20-22, 21-19, 21-11తో లు గువాంగ్ జు ను ఓడించి ప్రత్యర్థి ఆధిక్యాన్ని 3-2కు తగ్గించాడు.

## భారత్ శుభారంభం ప్రపంచ టీమ్


లండన్: ప్రతిష్టాత్మక ప్రపంచ టీమ్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల టీమ్ శుభారంభం చేసింది. మంగళవారం మొదలైన మెగాటోర్నీలో భారత్ 3-0తో ట్యునీషియాపై అద్భుత విజయం సాధించింది. మానుశ్ షా, మానవ్ థక్కర్, హర్మీత్ దేశాయ్ జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించారు. మానుశ్ షా 11-5, 9-11, 11-3, 11-5తో ఎసిద్ వస్సిమ్‌పై అలవోకగా గెలిచాడు. పూర్తి ఏకపక్షంగా సాగిన మరో గేమ్‌లో మానవ్ థక్కర్ 11-3, 11-3, 11-3తో యూసెఫ్ అద్లిపై సునాయాస విజయం ఖాతాలో వేసుకున్నాడు. హర్మీత్‌దేశాయ్ 11-5, 11-4, 11-8తో అబుబాకెర్ బౌరెస్‌ను చిత్తుగా ఓడించాడు. స్లోవేకియా, గ్వాటెమాల, ట్యునీషియాతో కలిసి గ్రూపు-7లో ఉన్న భారత్ ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతున్నది. మరోవైపు మహిళల విభాగంలో ఉగాండ పోటీకి గైర్హాజరు కావడంతో భారత్ 3-0తో ముందంజ వేసింది. ఇదిలా ఉంటే ప్రపంచ చాంపియన్‌షిప్ సన్నద్ధత కోసం సాయ్ రూ.90 లక్షలు మంజూరు చేసింది.



## చిక్కుల్లో పరాగ్

రాజస్థాన్ రాయల్స్ సారథి రియాన్ పరాగ్ చిక్కుల్లో పడ్డాడు. పంజాబ్‌తో మ్యాచ్ సందర్భంగా డ్రెస్సింగ్ రూమ్‌లో అతడు ఈ-సిగరెట్ తాగుతూ కనిపించాడు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.ఐపీఎల్ నిబంధనల ప్రకారం స్టేడియం, డ్రెస్సింగ్ రూమ్‌లో ధూమపానం అనుమతి లేదు. అదీగాక భారత్‌లో ఎలక్ట్రానిక్ సిగరెట్ల అమ్మకాలపై నిషేధం ఉంది. విచారణలో గనుక పరాగ్ ఈ చర్యకు పాల్పడ్డాడని తేలితే మాత్రం అతడిపై కఠిన శిక్ష పడే అవకాశముంది.

## డ్రెస్సింగ్ రూమ్‌లో స్మోకింగ్.. వివాదంలో రాజస్థాన్ కెప్టెన్



రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్(=అఖఱఅ ౧ఱతీఱస్త్ర) వివాదంలో చిక్కుకున్నాడు. మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్ఆర్ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్ జరుగుతున్న సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ స్మోకింగ్ చేశాడు. ఎలక్ట్రానిక్ డివైస్‌తో స్మోక్ చేసినట్లు కనిపించింది. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది. ఈ ఘటన ఇన్నింగ్స్ 16వలో చోటుచేసుకున్నది. అప్పటికే పరాగ్ ఔటై పెవిలియన్‌కు చేరుకున్నాడు.16 బంతుల్లో 29 రన్స్ చేసిన నిష్క్రమించిన పరాగ్.. ఆ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో దమ్ముకొట్టే విజువల్స్ కెమెరాకు చిక్కాయి. దీని పట్ల అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు. స్టేడియంలో ఉన్నప్పుడు ఆటగాళ్ల ప్రవర్తనకు సంబంధించిన నియమావళి ఉన్నది. బీసీసీఐ ఈ విషయంలో కఠినంగా వ్యవహరించనున్నది.



## ఎన్టీఆర్, ప్రభాస్‌లతో బ్లాక్ బస్టర్ హిట్స్.. అప్పుడు కుర్రాళ్ల ఆరాధ్య దేవత.. ఇప్పుడు ఇలా..

గ్లామర్ ఫీల్డ్‌లో టాలెంట్‌తో పాటు కాస్త 'లక్' కూడా తోడవ్వాలి. మొదటి సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్‌డమ్ తెచ్చుకుని, ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసినా కూడా సరైన సక్సెస్ లేక వెనకబడిపోయిన హీరోయిన్లు టాలీవుడ్‌లో చాలా మంది ఉన్నారు. అందులో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఒకప్పుడు ఆమె కుర్రాళ్ల ఆరాధ్య దేవత. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది.

ఎన్టీఆర్, ప్రభాస్?లతో బ్లాక్ బస్టర్ హిట్స్.. అప్పుడు కుర్రాళ్ల ఆరాధ్య దేవత.. ఇప్పుడు ఇలా.. చార్మీ కౌర్.. ఈ పేరు వినగానే కుర్రకారుకు ఒకప్పుడు నిద్రలేకుండా చేసిన అందాల భామ గుర్తుకొస్తుంది. 'నీతో', 'శ్రీ ఆంజనేయం' వంటి సినిమాలతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ పంజాబీ ముద్దుగుమ్మ, అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తనదైన నటనతోనే కాకుండా, గ్లామర్‌తోనూ ప్రేక్షకులను కట్టిపడేసిన చార్మీ, తాజాగా లేటెస్ట్ ఫోటోతో సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. సాధారణంగా సెలబ్రిటీల చైల్డ్‌హుడ్ ఫోటోలు లేదా కెరీర్ ప్రారంభంలో దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవ్వడం సహజం. అయితే ఇప్పుడు వైరల్ అవుతున్న చార్మీ ఫోటో చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. అందులో ఆమె చాలా అమాయకంగా, ఇప్పటి రూపానికి పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. "ఈ ఫోటోలో ఉన్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా?" అంటూ సాగుతున్న ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. ఒకప్పుడు ప్రభాస్, ఎన్టీఆర్, రవితేజ, వెంకటేశ్, నాగార్జున వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటూ నటిగా తనదైన ముద్ర వేసింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే ఊహించని విధంగా సినిమాలకు గుడ్ బై చెప్పేసింది. తాజాగా ఈ అమ్మడు లేటెస్ట్ లుక్స్ చూసి ఫ్యాన్స్ షాకవుతున్నారు. అందులో అసలు గుర్తుపట్టలేనంతగా మారిపోయి కనిపిస్తుంది. ప్రస్తుతం చార్మీ సినిమాల్లో నటించకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తన జిమ్ వర్కవుట్స్, వెకేషన్ ఫోటోలు, సినిమా అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు పంచుకుంటుంది. తాజాగా వైరల్ అవుతున్న ఆమె పాత ఫోటోను చూసి "అప్పుడు ఇప్పుడు కూడా చార్మీ ఎంతో క్యూట్‌గా ఉంది" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా, టాలీవుడ్ తెరపై తనకంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించుకున్న ఈ 'మంత్ర' బ్యూటీ, నేటికీ వార్తల్లో నిలుస్తూనే ఉంది.



## రాముడికి ఇచ్చిన మాట కోసం!

పానిండియా బ్లాక్‌బస్టర్ 'హను-మాన్'కి సీక్వెల్‌గా వస్తున్న మైథలాజికల్ అడ్వెంచర్ 'జై హనుమాన్'. సప్త చిరంజీవుల మేళవింపుతో కూడిన కథాంశంతో హాలీవుడ్ 'అవెంజర్స్'ని తలపించేలా దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కిస్తున్న ఈ వెండితెర అద్భుతానికి కథానాయకుడు 'కాంతార'ఫేం రిషబ్‌శెట్టి. ఇందులో ఆయన వీరాంజనేయుడిగా కనిపించబోతున్నారు. రానా దగ్గుబాటి కీలక పాత్ర పోషించనున్నారు. ఆ పాత్ర వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచింది. ఇక శుక్రచార్యుడిగా అక్షయ్‌ఖన్నా.. ఇలా వివిధ పాత్రల్లో దేశంలోని పేరెన్నికగన్న తారలంతా ఈ సినిమాలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఒక షెడ్యూల్‌ని పూర్తిచేసుకున్నది. మలి షెడ్యూల్ బుధవారం నుంచి మొదలైంది. రిషబ్‌శెట్టి, రానా, అక్షయ్‌ఖన్నాలపై కీలక సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కిస్తున్నారు. రాముడికిచ్చిన మాట కోసం హనుమంతుడు చేసిన యుద్ధమే ఈ సినిమా అని ఇన్‌సైడ్ టాక్. సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈచిత్రానికి సంగీతం: గౌర హరి.



## అల్లెల్లే.. అల్లెల్లే.. కలిసే ఎదలే..

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. డా.మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రషా తడాని కథానాయిక. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో పి.కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ తుది దశకు చేరుకున్నది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020